డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

## డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

**తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదల**

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో 783 గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్‌లో కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.

మిగతా 2లో..


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 23 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 196 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:20 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

**సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): రైతుల పంటలు పండించే భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుంది. గిరిజనుల భూములు వారికే ప్రభుత్వం అప్పగించి ఫార్మాసిటీని

మిగతా 2లో..

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

- వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి
- లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు
- ముగిసిన రాష్ట్రపతి పర్యటన
- రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం




హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర

మిగతా 2లో..



# హైదరాబాద్ ఫార్మాసిటీలో భారీగా పెట్టుబడులు

**గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టనున్న పలు కంపనీలు**

- ముందుకు వచ్చిన పలు దిగ్గజ కంపెనీలు
- రూ.5,260 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న సంస్థలు
- 12,490 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం
- సచివాలయంలో ముఖ్యమంత్రితో ఫార్మా ప్రతినిధులు భేటీ
- పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూలపై సంతకాలు

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగరంలో విశ్వనగరంగా ఎదుగుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు భాగ్యనగరంలో పెట్టుబడులు పెట్టాయి. వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్నాయి. తాజాగా.. హైదరాబాద్ ఫార్మాసిటీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలోని ఐదు దిగ్గజ ఫార్మా కంపెనీలు

మిగతా 2లో..

**సిఎం రేవంత్‌తో జేప ఏరియల్ మూర్ భేటీ**

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సౌత్ కరోలినా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ జేప ఏరియల్ మూర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిపై చర్చించారు.



## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు
- ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి
- లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కెటిఆర్



హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్

మిగతా 2లో..

## సన్నాలకు 500 బోనస్ విడుదల

**రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ**

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు

మిగతా 2లో..

# గడపగడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

**ప్రజాపాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం**

**7, 8, 9తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్**

**అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభ డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి

మిగతా 2లో..




## చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

పది మంది నక్సల్స్ హతం

సుక్మా,నవంబర్22(ప్రజాజ్యోతి): చత్తీస్‌ఘడ్‌లోని సుక్మాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సల్స్ హతం అయ్యారు. బెజ్జి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్‌రాజ్ తెలిపారు. అయితే నక్సలైట్లను మట్టుపెట్టిన తర్వాత డిస్ట్రిక్ రిజర్వ్ గార్డులు సంబరాలు చేసుకున్నారు. నక్సల్స్‌ను

మిగతా 2లో..

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

**అధికారులతో కీలక సమావేశంలో నిర్వహించిన రంగనాథ్**

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా

మిగతా 2లో..

# ఆదానీతో మోడీది ఆర్థిక బంధం

**ఆదానీని వెంటనే అరెస్ట్‌చేయాలి**

తెలంగాణలో ఆదానీకి ఇంచుభూమి ఇవ్వలేదు

కేటీఆర్ వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్ గౌడ్ మండిపాటు



హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం

మిగతా 2లో..




# సంపాదకీయం

## రేవంత్ వర్సెస్ కేటీఆర్ చుట్టూ తెలంగాణ రాజకీయం

తెలంగాణ రాజకీయం గత కొద్దిరోజులుగా రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా నడుస్తోంది. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా సీఎం రేవంత్‌కు పాలన చేతకావడంలేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ టార్గెట్ చేయగా.. కేటీఆర్‌ను కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. రెండు పార్టీల కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వార్‌గా తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోందంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. భారత రాష్ట్ర సమితి రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సే అని.. గాడ్సే శిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు..రేవంత్ ను బలహీనం చేస్తే చాలని బీఆర్ఎస్ భావిస్తోంది. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే..ఆయన పనైపోయినట్లేనని తమ పని సులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్‌కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో.. ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గారు. కేసీఆర్ ని గద్దె దించి సీఎం పీఠం అయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కు ధీటైన నేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023లో గెలవడానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు. ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడిపోతే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈ విషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ అధినేతకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనమవుతారని అప్పుడు కాంగ్రెస్ కూ దిక్కుండనది బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమై ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని.. తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నారని ఆయనకు సులువుగానే అర్థమైపోయి ఉంటుంది. అందుకే విజయోత్సవ సభల్లో రేవంత్ కేసీఆర్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తాను బీఆర్ఎస్ ను తొక్కకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్త నీయనని హెచ్చరికలు జారీ చేశారు. అంటే.. తెలంగాణ రాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం స్పష్టమైంది. ఐతే, బీఆర్ఎస్‌కు అర్థంకాని విషయం ఏమిటంటే..ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం మునపటిలా బలంగా లేదు. పైగా, రేవంత్‌ని దించేస్తే. ఆ స్థాయి ప్రజాకర్షణ కలిగిన నేత ఎవరు? ఈ ప్రశ్నకు కాంగ్రెస్ అధిష్టానం దగ్గర సమాధానం లేదు..అదే రేవంత్ బలం..బీఆర్ఎస్‌కు ఇప్పటికే ఈ విషయం అర్థం కావాలి.

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

మొదటిపేజీ తరువాయి..

చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహ వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగిసింది.

## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్‌కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీజే ధర్మాసనం సూచించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు సభాపతిని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్‌లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీజే స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపుర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

## డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

డిసెంబర్ 15,16 తేదీల్లో పరీక్షల్ని నిర్వహిస్తారు.తెలంగాణ గ్రూప్-2 రాత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు పరీక్షల టైం టేబుల్ టీజీపీఎస్సీ విడుదల చేసింది.తెలంగాణలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి డిసెంబరు 15, 16 తేదీల్లో రాత పరీక్షలు జరుగుతాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 2 హాల్ టికెట్లు డిసెంబరు 9 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయనికమిషన్ పేర్కొంది. తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల టైంటేబుల్, సూచనలతో కూడిన వివరాలను వెబ్‌సైట్‌లో విడుదల చేశారు. ప్రతి పేపరులో 150 ప్రశ్నలుంటాయి. 150 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

మొదటిపేజీ తరువాయి..

జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. లగచర్ల ఫార్మాసిటీని ఫోర్త్ సిటీగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ.2 లక్షల పైన పంట రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని, వీటిపై ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని పార్టీ క్యాడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం చేసిందని, మరో నాలుగేండ్లలో ఏమి చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ వందేళ్ల ఉత్సవాలను రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో గడప మల్లేశ్, దయానంద్,జనార్దన్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదానీతో మోడీది ఆర్థిక బంధం



మొదటిపేజీ తరువాయి..

ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు.అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేసినందున వెంటనే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు.

అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైళ్లో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలేవని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు.

అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమి ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టీపీసీసీ చీఫ్ జోస్యం చెప్పారు. అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉందంటూ మహేశ్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ ప్రభుత్వంలో ఆయన వేల కోట్ల లబ్ధి పొందారని, అదానీ ఆగడాలపై రాహుల్ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని ఆగ్రహించారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కెన్యా దేశం మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. ఢిల్లీలో ఒకలా తెలంగాణలో మరోలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. అదానీ అవినీతిపరుడు అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అంటూ ప్రశ్నించారు. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశం నిజం కాదా అంటూ ధ్వజమెత్తారు. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలు వెంటనే రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అని చెప్పిన రేవంత్.. తెలంగాణలో మాత్రం ఆయనకు గజమాల వేశారంటూ ధ్వజమెత్తారు.

## చత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

హతమార్చిన ఆనందంలో చిందేశారు. గన్నులు పట్టుకుని .. గుంపులుగా డ్యాన్స్ చేశారు. గిరిజన తెగల స్టయిల్‌లో నృత్యం చేశారు. కొరాజ్‌గూడ, దంతేస్పురం, నాగారం, బందార్పదార్ గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో కొంటా, కిస్టారం ఏరియా కమిటీ నక్సల్స్ సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో.. ఉదయం ప్రత్యేక దళాలు ఆపరేషన్ చేపట్టాయి. ఆ ప్రాంతం నుంచి 10 మంది నక్సలైట్ల మృతదేహాలను రికవరీ చేసినట్లు ఐసీ సుందర్‌రాజ్ తెలిపారు. నక్సల్స్ నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్సాస్ రైఫిళ్లు, ఏకే-47, ఎస్ఎల్ఆర్ గన్లను కూడా సీజ్ చేశారు.జిల్లా రిజర్వ్ గార్డులతో పాటు సీఆర్పీఎఫ్ దళాలు కూడా కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

మొదటిపేజీ తరువాయి..

కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు.

'ఐఎండీ 1875లో ఏర్పడింది. హైడ్రా జీహెచ్ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు. పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు. 'ఐఎండీ వల్ల ముందే ఊహించగలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషినల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. మెట్రో సిటీలలో వాతావరణ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. క్లౌడ్ బరస్ట్స్ కూడా పెరుగుతున్నాయి. నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. వర్షం పడినప్పుడు వరద నీరు ఇంకడానికి చాలా సమయం పడుతుంది. సాయంత్రం 4, 5 గంటలకు వర్షం పడితే భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఆ నీరు ఇంకడానికి మార్గాలు లేవు.. సిటీలో 150 వాటర్ లాగింగ్స్ ఉన్నాయి. అర్బన్ డిజాస్టర్‌ల మీద ఫోకస్ పెట్టాలి.157 ఏడబ్ల్యూఎస్ స్టేషన్స్ ఉన్నాయి.. ఇంకా కావాలి. ప్రతి 15నిమిషాలకు బెంగుళూరులో ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌ల నుంచి డేటా కలెక్ట్ చేస్తారు.. మనం కూడా దీనికి మారాలి. సిటీలో వెదర్ రెడర్స్ కావాలి..జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి హిల్ ఏరియాల్లో పెట్టాల్సిన అవసరం ఉంది. వెదర్ అలర్ట్స్ స్పెసిఫిక్‌గా ఉండాలి. ఇక్కడ వర్షం పడుతుందని కాకుండా ఇక్కడ పడదని చెప్పేలా వెదర్ అలర్ట్స్ ఉండాలి. వర్షాలు పడుతున్నపుడు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం వల్ల ఎకనామికల్ లాస్ కూడా ఏర్పడుతుంది..హైడ్రా, ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. అర్బన్ డిజాస్టర్స్ కో సంబంధించి ఐఎండీతో కలిసి పనిచేస్తుంది. నేను మెకానికల్ ఇంజనీర్‌ని, అయినా వీటి గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రజలు వెదర్ అలర్ట్స్‌ని సీరియస్‌గా తీసుకునేలా హైడ్రా పని చేస్తుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

## గడపగడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు. మావేశానికి మంత్రులు ఉత్త మ్ , పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా, ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెర వేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నేడు సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్భంగా ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్.బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్ లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అదేవిధంగా ఈనెల 30 వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా డిసెంబర్ 7, 8, 9 తేదీలలో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల ఉత్సవాలలో మహిళలు, పిల్లలు, పౌరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే, ప్రతీ జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రతీ గ్రామ స్థాయి నుండి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ఈ ప్రజా విజయోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని తెలియచేసారు. ప్రతీ శాఖలో ఈ సంవత్సర కాలంలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలపై అంతర్గతంగా వేడుకలు నిర్వహించుకోవాలని డిప్యూటీ సి.ఎం ఆదేశించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విజయాలను ప్రతీ వ్యక్తికీ చేరవేసేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడులలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్సైట్లో, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులు, షార్ట్ ఫిలిం లు, తదితర ప్రచార అంశాలను హోర్డింగులు, ప్రకటనలు, సోషల్ మీడియాలా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

## హైదరాబాద్ ఫార్మాసిటీలో భారీగా పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

ముందుకొచ్చాయి. డాక్టర్ రెడ్డీస్, అరబిందో, హెటిరో, ఎంఎస్ఎన్, లారస్ కంపెనీలు గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టనున్నాయి.ఈ క్రమంలోనే దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్ మహానగరంలో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం(నవంబర్ 22) రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5,260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12,490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని



కేటాయించనుంది.ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ ఫార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్టన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది. హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది. మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కంపెనీలు ఫార్మా సిటీలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రెడీ కాగా.. పరిశ్రమల స్థాపనకు తమ ప్రభుత్వం అనుకూల వాతావరణం సృష్టిస్తుందని మంత్రి తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం -VI

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు సబ్ రూల్ (1)ను అనుసరించి మరియు నియమము 19లోని ఉప నియమము (1)ని అనుసరించి)

ప్రాథమిక నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్, కామారెడ్డి ఫైల్ నెం.జి1/5900/2024 తేది:08.11.2024
ఆర్‌డిఒ, కామారెడ్డి ఫైల్ నెం.డి/295/2022 తేది: .10.2024
గెజిట్ నెం. 148 తేది: 13.11.2024

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణవాడి గ్రామ పరిధిలో గల ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన భూమి విస్తీర్ణం (1.10) ఎకరముల భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజీ నెం.22లో ఎడమ ప్రధాన కాలువ నిర్మాణము నిమిత్తము అవసరమున్నదని తెలంగాణా ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, కామారెడ్డి గారు భావిస్తున్నారు.

సదరు భూసేకరణ చట్టంలోని సెక్షన్-10-ఎ క్రింద ఇవ్వబడిన అధికారాల అమలులో, తెలంగాణా ప్రభుత్వం జి.ఓ.యం.ఎస్.నెం.36 ఐ&సి.ఎ.డి. (ఎల్.ఎ.ఆర్&ఆర్/ఎ2) శాఖ, తేది:30.06.2017 ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టును భూసేకరణ చట్టం 2013 (30/2013)లోని ఛాప్టర్- II & IIIలలోని నిబంధనల నుండి మినహాయింపు ఆదేశాలను జారీచేసినారు. అందువల్ల ఈ భూసేకరణ కూడా కాళేశ్వరం ప్రాజెక్ట్ క్రింద వస్తోంది కాబట్టి, ప్రస్తుత భూసేకరణకు, భూసేకరణ చట్టం 2013 (30/2013)లోని చాప్టర్-II&IIIలలోని నిబంధనల విధానాన్ని అనుసరించవలసిన అవసరము లేదు.

షెడ్యూల్

గ్రామము: బ్రాహ్మణవాడి మండలము: తాడ్వాయి జిల్లా:కామారెడ్డి

| క్ర సం | సర్వే నెం. | భూమి విధము | భూమి రకం | భూ సేకరణ కాబడు విస్తీర్ణము (ఎ.గుం) | పట్టేదారు పేరు (ధరణి ప్రకారం) | హద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | కట్టడాలు ఏవైనా ఉంటే |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 45/1ఎ, 45/3/ఇ, 45/ఎ/2 | పట్టా | మెట్ట | (0.10, 0.1250 మొత్తం 1.0250 | చిన్న గొల్ల మల్లయ్య తండ్రి రాజయ్య | 44 | 46 | 47 | 50 | -- |
| 2 | 45/1ఎ | పట్టా | మెట్ట | 0.0750 | చిన్న గొల్ల సాయవ్వ భర్త సాయన్న | 44 | 46 | 47 | 50 | -- |
| | మొత్తము | | | 1.10 | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం- 2013, లోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు తెలియచేయుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది. భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, కామారెడ్డి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, కామారెడ్డి వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏవైనా పని దినములలో కార్యాలయ పని వేళలో తనిఖీ చేసుకోవచ్చును.

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, కామారెడ్డి గారు రెవెన్యూ డివిజనల్ అధికారి, కామారెడ్డి గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణకు సంబంధిత సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశంలో ప్రవేశించి సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వడానికి లేదా భూ స్వరూపం తెలుసుకొనుటకు బోర్ వెయ్యడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టటానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టరు, కామారెడ్డి గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/ తాకట్టులు సంబంధించిన చర్యలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియ చేయనైనది.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఏలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై సెక్షన్-15 ప్రకారం అభ్యంతరాలు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టరు, కామారెడ్డి గారి ముందు వారి అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియజేయ వచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, కామారెడ్డి
సం/- అదనపు కలెక్టర్ కామారెడ్డి
సం/- జిల్లా కలెక్టర్ కామారెడ్డి

DIPR RO.No.383/LA/PP/Advt/Pub/2024-25

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

వాంకిడి, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి)
విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డి టి డి ఓ రమాదేవి అన్నారు. శుక్రవారం



రోజు బంబారలో గల ఆదర్శ పాఠశాలను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ఉపాధ్యాయులకు సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొట్నకే దేవరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మబడి ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, నవంబర్ 22(ప్రజాజ్యోతి):
బెల్లంపల్లి పట్టణం అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ గందె శ్రీశాంత్ పుట్టినరోజు సందర్బంగా వారి తల్లిదండ్రులు శ్రీమతి శ్రీ గందె స్వప్న -శ్రీనివాస్ దంపతుల సహకారంతో



అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 296వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు గందె చెంద్ర శేఖర్,డి రాము, జె తరుపతి, వినయ్, బి రాజ గోపాల్, రాజిత్, రమేష్, మల్లేష్, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య, చెందుపట్ల లింగమూర్థి, యం డి యుసుఫ్, పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పత్రిక ప్రకటన

బెల్లంపల్లి, నవంబర్ 22(ప్రజాజ్యోతి):
ఆదినారాయణ అనే వ్యక్తి ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చి అరిజన్ డైరీ పేరున ఈ ప్రాంత రైతులను మోసం చేసి చీటింగ్ కేసు పై జైలుకి వెళ్లి వచ్చి మళ్లీ బెల్లంపల్లి ప్రాంతంలో సర్వేనెంబర్ 89/2 షిండే దేవానంద్ అనే రైతుకు చెందిన సొంత భూమిని కన్నాల శివారు నేషనల్ హైవే ప్రక్కనగల భూమి బెల్లంపల్లి ఎక్స్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దగ్గర కొన్నాను అని మాయ మాటలు చెప్పి కొంతమంది దగ్గర డబ్బులు తీసుకొని ఆ భూమి అమ్మడానికి చూస్తున్నారు.అది నమ్మి కొంతమంది శుక్రవారం రోజున భూమిపైకి రావడం జరిగింది ఇట్టి భూమిని నేను కానీ ఆదినారాయణ కానీ కొనడం అమ్మడం జరగలేదు ఇట్టి భూమిపై ఆదినారాయణ కు ఎలాంటి సంబంధం లేదు ఈ ప్రకటన ప్రతి ప్రకటన భావించి ఈ ప్రాంత ప్రజలు మరోసారి ఆదినారాయణ చేతిలో మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

## మాలల సింహ గర్జన పోస్టర్ విడుదల

ముధోల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):
డిసెంబర్ 1న హైదరాబాద్ లో జరగబోయే మాలల సింహా గర్జన సభను మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో మాలలు హాజరై సభను



విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కుంటాల మండలంలోని ఓల గ్రామంలో సింహ గర్జన పోస్టర్ విడుదల చేసి ప్రతీ ఒక్కరూ పేద్ద సంఖ్యలో మాలలు హాజరై సభను విజయవంతం చేయాలని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వర్గీకరణ వ్యతీరేక పోరాట కమిటీ మండలం అధ్యక్షుడు సాయి,సభ్యులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

బోథ్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి)
బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం క్రీడా పరికరాలను అందజేశారు. ఒకసారి వివరాల్లోకి వెళితే పాముల విష్ణు అనే గ్రామ యువకుడు పాఠశాలలో క్రీడా పరికరాల కొరతను గూర్చి పాఠశాల



సిబ్బంది విష్ణు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విష్ణు ఆ విషయాన్ని దన్నూర్ బి అభివృద్ధి ఫోరం సోషల్ మీడియా గ్రూప్ లో పోస్ట్ చేశారు. ఇది గమనించిన గ్రామానికి చెందిన ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చౌకి చంద్రకాంత్ స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.కె హైదర్ అలాగే ప్రైవేటు చిరు ఉద్యోగి రత్నాపురం లింగన్న స్పందించి పాఠశాల పూర్వ విద్యార్థులుగా తమ వంతుగా ఆర్థిక విరాళల రూపంలో 8వేలు అందించారు. దీంతో ఆ విరాళాలతో క్రీడా పరికరాలను కొని స్కూల్ సిబ్బందికి శుక్రవారం డాక్టర్ గంగారం చేతుల మీదుగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజుకు అందించారు. మానవతా దృక్పథంతో యువకులు చేసిన సహాయాన్ని గ్రామస్తులు అభినందనలతో కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, వ్యాయమా ఉపాధ్యాయురాలు సంగీత, షేక్ అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ప్రభుత్వ భూముల కబ్జా

### కోర్టుల నుండిఅధికారులకు నోటీసులు
### కౌంటర్ దాఖలు చేయకుండా చోద్యం చూస్తున్న అధికారులు

బెల్లంపల్లి, నవంబర్ 22(ప్రజాజ్యోతి)
కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని బెల్లంపల్లి తాసిల్దార్ గారికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని,పాలిటెక్నిక్ కళాశాల ముందు గల దాదాపు 20 లక్షల రూపాయలు విలువ చేసే భూమి,అలాగే 2వ వార్డ్ ఇందిరమ్మ కాలనిలోని అంగన్వాడీ సెంటర్ కు సంబందించిన భూమిని కొంతమంది అధికారుల,ప్రజాప్రతినిధుల అండదండలతో అద్దు, అదుపు లేకుండా కబ్జా చేస్తున్నారని,నకిలీ పేపర్స్ సృష్టించి కోర్టులను సైతం బురిడీ కొట్టిస్తూ స్టే ఆర్డర్స్ తీసుకువస్తున్నారని,అధికారులకు పలుసార్లు విన్నవించిన కేవలం వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప ఫలితం లేకుండా పోతుందని,అధికారులను ప్రశ్నిస్తే అవి కోర్టులో ఉన్నాయని ఏమి చేయలేమని చేతులు



దులుపుకుంటున్నారని,ప్రభుత్వ భూమని తెలిసిన ఏమి చేయలేక పోవడమే కాక కబ్జా దారులు అధికారులకు పంపిన కోర్టు ఆడర్స్ కు బదులు వీరు తిరిగి కౌంటర్ దాఖలు చేయకుండా చోద్యం చూస్తూ ఉండటం వల్ల కబ్జాదారులు ఇదే అదునుగా భావించి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అడ్డుకోవడంలో విఫలమయ్యారని,ఇప్పటి వరకు ఎంతమంది ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారని అధికారులకు కంప్లీట్ చేశారో,ఎంతమంది కోర్టు నుండి నోటీసులు చూపెట్టారో,పంపారో,ఎన్ని అక్రమ కట్టడాలు కూల్చివేశారో,కోర్టుల నోటీసులు పంపించిన భూములు ప్రభుత్వ భూముల, ఇతర భూముల ఏమైనా గుర్తించారో,ప్రభుత్వ భూములైతే ఎన్నింటిపై కోర్టులో వీరికి వ్యతిరేకంగా కౌంటర్లు దాఖలు చేశారో,ఎంతమంది పై క్రిమినల్ కేసులు బుక్ చేశారో వీటన్నింటిపై అధికారులు శ్వేత పత్రం విడుదల చేయాలని,ప్రభుత్వ భూములను కాపాడాలని నిజమైన నిరుపేదలకు పంచాలని లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్నగర్ టౌన్, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి ):
విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో



పెట్రోల్ బంక్ ఏరియాలో గల మహాత్మ జ్యోతిబాపూలే, తెలంగాణ బి. సి. సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు, వంట సామాగ్రి, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యమైన విద్యాబోధన అందించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సన్నద్ధం చేయాలని, అదనపు తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన తీరుపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించి వంట సామాగ్రి నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని, స్నానపు గదులు, మూత్రశాలలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, చలికాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల ఆహారంలో కాలం చెల్లిన సరుకులను వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. దహేగాం మండలంలోని చిన్న రాస్పల్లి గ్రామంలో భూమిని కేటాయించి త్వరలో పక్కా భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి సజీవన్, తహసిల్దార్ కిరణ్ కుమార్, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమాత్య.. ఆలయాల అభివృద్ధికి.. నిధులు ఇవ్వండి

### -బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్

బోథ్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి)
బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాలకు పెండింగ్ లో ఉన్న నిధులను విడుదల చేయాలని, టెండర్ దశలో ఉన్న బోథ్ పట్టణ కేంద్రంలోగల శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయానికి టెండర్లు



పిలవాలని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ శుక్రవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని సచివాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని దేవాలయాలకు కావలసిన నిధులు మంజూరు చేస్తామని, నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలగజేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే గిరిజన ఆదివాసి గూడాలలో వారి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా దేవాలయాల నిర్మాణానికి కృషి చేయాలని, శివ భక్త మార్కండేయ ఆలయానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని తెలిపారు. అంతేకాకుండా ప్రారంభోత్సవానికి రావాలని మంత్రిని ఆడే గజేందర్ కోరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్, మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోమురం కోటేశ్వర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు భోజన్న , మాజీ ఎంపీపీ మల్లేష్ పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో సమాచారాన్ని స్పష్టంగా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్ నగర్ టౌన్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):
ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో ఎన్యుమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్ లైన్ లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సర్వేలో సేకరించిన సమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి చేపట్టిన సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రక్రియలు సేకరించిన ప్రతి సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని, ఎన్యుమరేటర్లు ప్రభుత్వం నిర్దేశించిన సర్వే నమూనాలో నమోదు చేసిన సమాచారాన్ని అక్షర దోషాలు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఎలాంటి అశ్రద్ధ వహించకూడదని తెలిపారు. దివ్యాంగుడైన జాకీర్ పాషా రెండు చేతులు లేకపోయినా తన కాలివేళ్ళతో డాటా ఎంట్రీ చేస్తున్న తీరును పరిశీలించి అభినందించారు. డాటా ఎంట్రీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసే విధంగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ కిరణ్ కుమార్, సిబ్బంది,



టాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

### విద్యార్థులతో కలిసి సౌకర్యాలపై ఆరా
### ఆత్మహత్యలు చేసుకొని భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని సూచన
### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే
### వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ తో సమస్యలపై చర్చ

ముధోల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):
బాసర త్రిబుల్ ఐటీ ని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇటీవలే ట్రిబుల్ ఐటీ లో స్వాతి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం, పెద్ద మొత్తంలో విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఆయన



బాసర ట్రిబుల్ ఐటీ కి వెళ్లి విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలో ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయన్న విషయంలో ఆరా తీశారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఏదైనా సమస్యలుంటే తనకు నేరుగా కాల్ చేయాల్సిందిగా సూచించారు.ఏదైనా కష్టం వస్తే ఆత్మహత్య పరిష్కారం కాదని, సమస్యను తోటి మిత్రులకు, తల్లిదండ్రులకు,అధ్యాపకుల దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యతోఏదైనా సాధించగలుగుతామని, మనిషికి ఆస్తులు,అంతస్తుల కంటే విద్యనే ప్రాధాన్యమని చెప్పారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ట్రిబుల్ఐటీ లో బోధన, క్రీడా,ఇతరత సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ తో సమావేశమయ్యారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందుతున్న ప్లేస్మెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. ఏయే కంపెనీల్లో విద్యార్థులు ఉద్యోగాలకుసెలెక్ట్ అవుతున్నారన్న విషయంపై



చర్చించారు. ఈ సందర్భంగా త్రిబుల్ ఐటీ అధ్యాపకులు ఎమ్మెల్యేకు కొన్ని సమస్యలను తెలియజేశారు.సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. తాను ఇచ్చిన మాట ప్రకారం విద్య పైనే ప్రధాన దృష్టి సారిస్తానని అందులో భాగంగానే పలుమార్లు ట్రిబుల్ ఐటీని సందర్శించడం జరిగిందని,సమస్యలపై మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు,నాయకులు వెంగల్ రావు,తదితరులు ఉన్నారు.

## మాలలు సింహ గర్జన సభ విజయవంతం చేయాలి

ముధోల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి):
ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముధోల్ తాలూకా ఆధ్వర్యంలో ఈ రోజు బాసర గ్రామంలో చలో హైదరాబాద్ డిసెంబర్ 1 తేదీన జింఖాన మైదానంలో జరిగే మలల సింహ గర్జన పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమాంలో విఠల్ కాంబ్లే ,పాండ్రంగ్ శ్రీసాగర్,ఉపాధ్యక్షులు, దాసరి రాజారాం,ఉపకోశాధికారి,లక్ష్మణ్ హట్టేరావు, ఉపాధ్యక్షులు,రాజేందర్ కైత్వడ్ సంయుక్త కార్యదర్శి, భూమన్న, పద్మారావు, అనిల్,సతీష్, దేవరావు బాబు,గ్రామ పెద్దలు పాల్గున్నారు విఠల్ కాంబ్లే తాలూకా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మాలల సింహ గర్జన సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్22 ( ప్రజాజ్యోతి ).
నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వా పేట్ గ్రామంలో పిఏసిఎస్ మంజులాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.
రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను



పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతులకు కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం గోపాల్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, గ్రామీణ తహసిల్దారు సంతోష్, తదితరులు ఉన్నారు.

## పాఠశాలను పరిశీలించిన డిఈవో రామారావు

నిర్మల్ టౌన్ నవంబర్,22(ప్రజాజ్యోతి):
డిసెంబర్ మొదటి వారంలో నిర్వహించే జిల్లా సైన్స్, ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ కోసం గురువారం నిర్మల్ లోని సెయింట్ థామస్ పాఠశాలను జిల్లా విద్యాధికారి రామారావు పరిశీలించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించేలా ఏర్పాటు చేస్తున్నట్లు అయనా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీజీఈ పద్మా కస్తూర్బా గాంధీ సమన్వయకర్త సలోమి కరుణ తదితరులు పాల్గొన్నారు

# సగర కులస్తులను బీసీ-ఏ లో చేర్చాలి

## -జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు

నాగర్ కర్నూల్, నవంబర్ 22(ప్రజా జ్యోతి): సగర కులస్తులను బిసి-డి జాబితా నుండి బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు డిమాండ్ చేసారు.శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన బీసీ కమిషన్ చైర్మన్ బృందానికి



పలు సమస్యలపై వినతిపత్రం అందించారు.సంచరజాతులు, భవన నిర్మాణ కార్మికులైన సగరులకు ఇందిరమ్మ ఇళ్లలో రిజర్వేషన్ కల్పించాలని,కాంట్రాక్టర్ పనులకు ఉచిత లైసెన్సులు ఇవ్వాలని, ప్రాజెక్టులు కట్టింది సగరులు కనుక ప్రాజెక్టు పనుల్లో నాన్ టెక్నికల్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వ రంగంలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు శీను, పడకంటి రాజు, సూరంపల్లి సుధాకర్,గుంటి చంద్రనారాయణ,తిరుపతయ్య వావిలాల సురేష్ పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్22: నారాయణపేట జిల్లాలో ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ,ఎం.ఎస్.ఎం.ఈ.రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శుక్రవారం జిల్లా




కలెక్టరేట్లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన డిసిసి సమావేశానికి చైర్మన్ గా జిల్లా కలెక్టర్, కో కన్వీనర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ వ్యవహరించారు.ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 2024%-%25 సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసానికి1359.11 కోట్లతో త్రైమాసిక వృద్ధి ఇది వార్షిక ప్రణాళికలో 41.59 శాతం మరియు ఎస్. ఎం .ఈ సెగ్మెంట్ సంబందించి 96.66 కోట్లతో 38 .41 శాతం ప్రగతి,మరియు ప్రా7దాన్యత రంగానికి 1211.01 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్ డి. ఎం విజయ్ కుమార్ వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రాదాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఋణ మాఫీ పొందిన రైతులకు ఈ నెలాఖరిలోగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు ఋణ మాఫీ లబ్ది చేకూర్చే విధంగా బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్.బి.ఐ నుంచి బి.పల్లవి, నాబార్డు అధికారి షణ్ముఖ చారి , ఎస్.బి. ఐ.ఏజీఎం అనిల్ కుమార్, జిల్లాలోని అన్ని బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొని వివిధ సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప మాట్లాడుతూ...మహిళా శక్తి పథకం కింద క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు ,సోలోర్ ఎనర్జి వంటి పథకాలను ప్రోత్స హిస్తున్నామని వారికి బ్యాంకర్లు సహకారం అందించాలని కోరారు. జిఎండిఐసీ మహేష్ మాట్లాడుతూ పి.ఎం. విశ్వకర్మ కింద ట్రైనింగ్ తీసుకున్న లబ్దిదారులకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ కు ఎంపికైన విద్యార్థిని

## - విద్యార్థిని సన్మానించిన ఎమ్మెస్సెన్ స్కూల్ చైర్మన్

నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి) బుధవారం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షల్లో ఎంఎస్ఎన్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి శ్వేత జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. శుక్రవారం అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఎం ఎస్ ఎన్ స్కూల్లో శ్వేత విద్యార్థిని కి స్కూల్ చైర్మన్ తో పాటు కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్ ప్రిన్సిపాల్ వెంకటయ్య ఉపాధ్యాయుల బృందం ప్రశాంత పత్రం అందించి




విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందంతో పాటు విద్యార్థినీలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ తో రైతులలో ఆనందం

## డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి

అడ్డాకుల, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాలలో 5 వందల రూపాయల బోనస్ విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం "ప్రజా జ్యోతి" తో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలులో ధాన్యం సేకరించిన వారంలోపే రైతుల ఖాతాలలో 5 వందల రూపాయల బోనస్ నగదు విడుదల చేసి రైతుల జీవితాలలో వెలుగులు నింపారని గుర్తు చేశారు. బోనస్ ఇవ్వడం లేదని రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు ఏం సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు, సలహాలు ఇవ్వకపోయినా సరే కానీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. రైతుల జీవితాలలో వెలుగులు నింపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డికి మహబూబ్ నగర్ జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.



# విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్22: పాఠశాలలు,వసతి గృహాలలో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన





అల్పాహారం,భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్దగల కస్తూర్బా పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలతో పాటు సింగారం మలుపుదారిలోని దామరగిద్ద బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో వసతి గృహాలకు సరఫరా చేసే బియ్యాన్ని పరిశీలించి, బాగా లేకపోతే తిరిగి పంపించాలని సూచించారు. అల్పాహారం మధ్యాహ్న, రాత్రి భోజనానికి తీసుకువచ్చే గుడ్లు, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాతే వాటిని వంటకు వినియోగించాలని తెలిపారు. వసతి గృహాలలో మెస్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, కేర్ టేకర్లు అల్పాహారం, భోజనాన్ని ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. ఇకపై ప్రతి పాఠశాల, వసతి గృహాలలో అల్పాహారం, భోజనం, పాలు, పండ్లను పరిశీలించేందుకు అక్కడి స్టాఫ్ ను నియమించి, పూర్తి బాధ్యతను వారికి అప్పగించాలన్నారు. ఇప్పటినుంచి ఉపాధ్యాయుల పేర్లతో కూడిన డ్యూటీ చార్ట్ ను తయారుచేసి, మెను బోర్డు మాదిరిగా పాఠశాలలు, వసతిగృహాలలో డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజుకారోజు పర్యవేక్షించాలన్నారు.అలాగే వంట ఏజెన్సీ నిర్వాకులు సైతం పరిశుభ్రతను పాటించాలన్నారు. కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ కొద్దిగా అన్నం తిని నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదని అక్కడి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు.ఎమ్మెల్యే నిధులతో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. మెస్ లో భోజనం చేస్తున్న విద్యార్థులతో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సింగారం వద్ద గల బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడ కూడా డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజు ఏ ఏ టీచర్ అల్పాహారం, భోజనాన్ని పరిశీలిస్తారని విషయాన్ని తెలుపుతూ డ్యూటీ చార్ట్ ను పెట్టి, రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఉదయం వచ్చే పాల నుంచి మొదలుకొని రాత్రి భోజనం వరకు ఎవరెవరు భోజనాన్ని పరిశీలిస్తున్నారనే విషయాన్ని ముందుగానే తెలపాలని చెప్పారు. మాగనూర్ లాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ పద్మ నలిని,వసతి గృహాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై బెదిరింపులు మంచివి కాదు

## బెదిరింపులు మానుకోవాలి సాక్షి రిపోర్టర్ కు ఫోన్ కాల్ ద్వారా బెదిరింపులు మంచిది కాదు

గద్వాల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 22: జోగులాంబ గద్వాల జిల్లా దళిత జర్నలిస్ట్ ఫారం అధ్యక్షులు దాదే పోగు వెంకటన్నమాట్లాడుతూ,రెండు రోజుల క్రితం సాక్షి రిపోర్టర్ పై దాడులు చేయడం మంచిది కాదని గద్వాల్ నియోజకవర్గంలో పెరుగుతున్న దళితులపై దాడులు,మరియు గద్వాల్ నియోజకవర్గానికి చెందిన సాక్షి రిపోర్టర్ కిరణ్ కు ఫోన్ కాల్ ద్వారా బెదిరింపులకు పాల్పడడం ఏమిటి నిజాన్ని నిబ్బరంగా చూపించేది జర్నలిజం అందులో భాగంగానే ఇసుక అక్రమాలకు పాడుతున్నట్టు పేపర్లో రావడం పట్ల సాక్షి రిపోర్టర్ కిరణ్ జాగ్రత్తగా ఉండు ఒళ్ళు జాగ్రత్త పెట్టుకొని కొడకా అంటూ పై



ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు పాల్పడటం మంచిది కాదు బెదిరింపులు మానుకోవాలి దీని వెనక ఏ రాజకీయ నాయకుడు ఉన్నాడో దీన్ని పరిగణంలోకి పోలీసు డిపార్ట్మెంట్ పరిగణంలోకి తీసుకొని చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరుతున్నాము.ఒక సాక్షి జర్నలిస్ట్ పై ఫోన్ కాల్ బెదిరింపులు మరి రేపు జిల్లాలో ఉన్న జర్నలిస్ట్ ల అందరిపై బెదిరింపు కాల్స్ రావని గ్యారెంటీ ఏంటి రేపటి రోజు గద్వాల్ జిల్లాలో ఉన్న జర్నలిస్టులు అందరి కూడా ఇలాంటి ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు పాల్పడే అవకాశాలున్నాయి కాబట్టి ఇలాంటి బెదిరింపు కాల్స్ రాకుండా తగిన అధికారులు పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

## -మధ్యాహ్న భోజన బాధ్యతలు మాకొద్దు తపస్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22 (ప్రజా జ్యోతి): బుధవారం మాగనూరు పాఠశాలలో మధ్యాహ్న భోజన లోపానికి





ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం పట్ల తపస్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో జరిగిన నిరసన కార్యక్రమంలో టిపియూఎస్ మండల ప్రధాన కార్యదర్శి కె.రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలా లేదా వంట చేయాలా అనే అయోమయ పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. మాగనూరు ఘటనకు బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మధ్యాహ్న భోజన బాధ్యతల నుండి ఉపాధ్యాయులను పూర్తిగా మినహాయించాలని వారు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లు అమ్మ ఆదర్శ కమిటీకి లేదా అక్షయపాత్రకు అప్పగించి ఉపాధ్యాయులను పూర్తిగా బోధన అంశాలకే వినియోగించుకోవాలని వారు విన్నవించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్, మాధవి,వెంకట్ రాములు,చంద్రకళ,పావని, మహేశ్వరి, ఉపాధ్యాయులు రాజ్ గోపాల్, నర్సిములు, ఆంజనేయులు, రాము, గోపాల్,శంకరయ్య, రాజంజనేయులు, రాము, నరసింహగౌడ్,రవీందర్, జగదీష్,రామాంజనేయులు, రాములు,నరసింహ,వెంకటయ్య, బాల్ రాజ్, ఆదం,వనజ, భారతి, మౌనిక తేజ,సౌమ్య,రమ్య, కల్పన,ప్రతిభ, సులోచన,నీలిమ,అనురాధ, వీణ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

గద్వాల నవంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో మహిళలు,పిల్లలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులకు రన్నింగ్,ఫుట్ బాల్, క్యారమ్స్,చెస్,ట్రై సైకిల్స్ వంటి క్రీడల పోటీలు నిర్వహించడం జరిగిందని,ఇట్టి ఆటల పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నరసింగ రావు జెండా ఊపి క్రీడలను ప్రారంభించినారు.క్రీడలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వెనుకబాటు తనానికి ఎవరు గురికాకుండా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి సమాజంలో వారికంటూ ఒక సుస్థిరమైన ప్రత్యేక స్థానం కల్పిస్తూ,వారిని చైతన్య వంతులు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.వైకల్యం ఉన్న వ్యక్తులు సరికొత్త ఆవిష్కరణలు రికార్డులు సృష్టించగలిగారని ఇంకా సృష్టిస్తున్నారు.కావున వారికి కావాల్సింది మేమున్నాం అనే భరోసా ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి,డివైఎస్ఓ ఆనంద్, దివ్యాంగుల సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

## -ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్,నవంబర్ 22(ప్రజా జ్యోతి): విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం తెలకపల్లిలోని కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక క్రీడా రంగాలలో రాణించి విద్యను అభ్యసిస్తున్న పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.మల్టీపర్పస్ అగ్రికల్చర్ ఆపరేషన్ రంగంలో విద్యార్థులు రోహిత్, తేజ, సాయి, సాత్వికులు ప్రతిభను చాటడం హర్షనీయమని అభినందించారు.ఇక కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కార్తీక్ కుమార్, తదితరులు ఉన్నారు.



# ఇలాంటి సంఘటనలతో రాజకీయం చేయడం సరైనది కాదు

## విద్యార్థుల తల్లిదండ్రులు అధైర్య పడొద్దు..నాణ్యమైన భోజనం అందిస్తాం: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 22 (ప్రజా జ్యోతి):



నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజుల క్రితం 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో ఈరోజు అడిషనల్ కలెక్టర్ బెన్ శాలోమ్ సమక్షంలో ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ,జిల్లా మిడ్ డే మీల్స్ అధికారి పర్యవేక్షణలో నాణ్యతమైన భోజనాన్ని వండి మొదట ఫుడ్ సేఫ్టీ అధికారిని మిడ్ డే మీల్స్ అధికారి తిన్న తరువాత విద్యార్థులకు భోజనం అందించారు,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట అడిషనల్ కలెక్టర్ బెన్ శాలోమ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మాగనూర్ పాఠశాలలో మొన్న జరిగిన ఘటనకు బాధ్యత వహించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకూడదని రాత్రికి రాత్రే మహబూబ్ నగర్ జిల్లా ఆసత్రికి విద్యార్థులను తరలించి మెరుగైన చికిత్స అందించడం జరిగిందని,గతంలో పాఠశాలలో ఇలాంటి సంఘటనలు మూడు సార్లు చోటుచేసుకున్నాయనీ గతంలో సరైన నిర్ణయం తీసుకుంటే ఇలాంటివి పునరావృతమయ్యేవి కాదని, జరిగిన సంఘటనను భూతద్దంలో చూస్తూ ప్రతిపక్షాలు ఇలాంటి ఘటనలపై రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మాగనూర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎవరు కూడా అధైర్య పడొద్దని ఇంత వరకు నియోజకవర్గంలో ముప్పై వరకు పాఠశాలలను పర్యవేక్షించానని,ఘటనకు బాధ్యులపై కఠినమైన చర్యలు చేపడతామన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు నియోజకవర్గంలో ఎక్కడ కూడా పునరావతం కాకుండా విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాలల్లోనే వంటగది, బియ్యం నిల్వచేసే స్టోర్ రూమ్లను అడిషనల్ కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరిశీలించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే అధికారులతో కలిసి నాణ్యతమైన బియ్యంతో ఆహారం వండి విద్యార్థులకు సరఫరా చేశామని విద్యార్థులకు నమ్మకం కలిగించేందుకు వారితో కలిసి భోజనం చేశామని కొత్త ఈఏజెన్సీ ను



నియమించమని వారు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బెన్ శాలోమ్,ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ,జిల్లా మిడ్డే మీల్స్ అధికారి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, వాకిటి శ్రీను,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలపై కళాజాత ప్రదర్శన



**మొగులపల్లి నవంబర్ 22 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంలో..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన విజయోత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిపిఆర్ఓ శ్రీనివాసుల ఆదేశాల మేరకు మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో మైస ఎర్రన్న కళాబృందంచే సంక్షేమ పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టి..ప్రజలను చైతన్య వంతులను చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మైస ఎర్రన్నతో పాటు దుప్పటి రవి, మంకాల యాకూబ్, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, బండారి అనిత, గడ్డం రజిత, చంటి తదితరులు పాల్గొన్నారు.


## కలెక్టర్‌ను కలిసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నాయకులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకరను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న మాట్లాడుతూ.. జిల్లా అక్రిడేషన్ కమిటీలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వం డిసెంబర్ నెలలో గిరిజన జర్నలిస్టులకు నిర్వహించబోతున్న శిక్షణ తరగతులలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో , గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్,కార్యదర్శి ముకులోత్ శరత్,వర్కింగ్ ప్రెసిడెంట్ నేతావత్ సుధాకర్,ఉపాధ్యక్షుడు పోరిక సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 75 కేజీల బియ్యం నూనె డబ్బా అందించిన

* ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి,నవంబర్ 22, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారంరాయపర్తి మండలం మైలారం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఈర్ల కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 75 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్సార్ .అర్ ఫౌండేషన్ అధినేత, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, గబ్బేట యాకయ్య, గబ్బేట కొమురయ్య, ఎల్లస్వామి, చిర్ర బిక్షపతి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట సమితి కమిటీ ఎన్నిక



**చిట్యాల( ప్రజా జ్యోతి) నంబర్ 22,** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీని మాజీ జెడ్పిటిసి జిల్లా కో కన్వీనర్ తరాల రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా పిసర సురేష్ బైరం రామకృష్ణ కంకణాల శంకర్ మేదర్ స్వామి వెలుగొండ తిరుపతి ఎన్నికయ్యారు. అనంతరం బోరం సమ్మయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1న మాలల సింహగర్జనకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించిన

* సాంఘిక గురుకుల పాఠశాల విద్యార్థినులు.

**రాయపర్తి, నవంబర్ 22 ,ప్రజా జ్యోతి.** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల రాయపర్తి విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలలో ఎనిమిదవ తరగతి P. ప్రసన్న, తొమ్మిదవ తరగతి B. సాత్విక, పదవ తరగతి V. లక్ష్మిప్రసన్న పాల్గొని విజేతలుగా నిలిచి, జిల్లా స్థాయికి అర్హత సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ అయినటువంటి సరిత ,ఉపాధ్యాయ బృందము విద్యార్థులను అభినందించారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

* మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి.
* రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం.



రాయపర్తి మండలం,పేరుకేడు గ్రామంలోని ప్రభుత్వ వరి ధాన్యంకొనుగోలు కేంద్రమైన ఐ.కే.పీ సెంటర్ లో ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చినా మాట నెరవేరుస్తు,రైతు రుణ మాఫీ,సన్న వరి ధాన్యానికి బోనస్ ఇస్తున్న సందర్భంగా, రైతులు,రైతు అనుబంధ సంఘాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి,ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నరు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్బంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏ.ఐ.సీ.సీ అగ్ర నేత రాహుల్ గాంధి , రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో రైతులకు రూ,,500 బోనస్ ఇస్తుందని,రైతు సంక్షేమనికి పెద్దపీట వేస్తూ ఏకాకాలంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకంగా అన్నదాతలకు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణ మాఫీ చేసిందని తెలిపారు,గతంలో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రోజుల తరబడి నిలిచి, దళారులకు రైతులు అమ్ముకునేవారని కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఆ పరిస్థితి ఎక్కడ లేదన్నారు, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలోకి డబ్బులు జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు,రాబోయే రోజుల్లో ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని, ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న, బిఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెప్తారాని తెలిపారు.

# జిల్లా మహా సభను జయప్రదం చేయండి



**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాంబశివ**

**వెంకటాపురం,నవంబర్ 22 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకపురం మండల కేంద్రంలో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కట్ల.చారి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి.సాంబశివ హాజరై మాట్లాడుతూ..డిసెంబర్ 6,7తేదీలలో ఏటూర్ నాగారం మండల కేంద్రంలో జరిగే జిల్లా మహా సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మహా సభలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఉద్యమాలు నిర్వహిస్తామని,అంతేకాకుండా పార్టీ ఎదుగుదలకు కార్యాచరణ రూపొందించి, కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

ఈ మహాసభకు జిల్లాలో ఉండే కార్మికులు, ఉద్యోగులు,వ్యాపారస్తులు,రైతులు,సహాయ సహకారాలు అందించి,మహాసభను విజయవంతం చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం.వాసు,జిల్లా నాయకులు కుమ్మరి. శ్రీను, వంకా. రాములు,మండల నాయకులు ఆదినారాయణ, చారి, మాణిక్యం,ప్రసాద్, బాబురావు,సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి గేమ్స్‌లో మరిపెడ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**మరిపెడ,నవంబర్22(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా స్థాయి బీసీ వెల్ఫేర్ హాస్టల్ గేమ్స్ నవంబర్ 20 న జరిగాయి. బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ లో చదువుతూ ఉన్న విద్యార్థులు నాలుగు ప్రీ మెట్రిక్ విభాగాలలో పాల్గొనడం జరిగింది. కబడ్డీ విభాగంలో బాలికల నుండి లతా,గంగోత్రి,సోనియా,అఫ్రీన్, వెన్నెల, పూజా గౌతమి,ఖోఖో విభాగంలో పూజా సంజన నందిని, అంజలి, కౌసల్యా, వాలీబాల్ విభాగంలో సాహితీ, హేమశ్రీ, అఫ్రీన్ అంజలి, పూజ, కౌసల్య, అథ్లెటిక్స్ లో 100 మీటర్ల పరుగు పందెంలో నందిని ప్రథమ స్థానం పూజ ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎన్నిక కాబడ్డారు. బాలుర విభాగంలో ఖోఖో లో భరత్,వాలీబాల్ లో ఆఫ్రిన్, అథ్లెటిక్స్ లో భరత్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి,స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్, హాస్టల్ వార్డెన్లు ఉమా రెడ్డి, ఈశ్వరమ్మ,కేర్ టేకర్ నాని, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.




# మృతుల కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేసిన



**ఎస్సార్.అర్. అధినేత శీనన్న.**

**రాయపర్తి, నవంబర్ 22, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్ర వారం రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామంలో బిఆర్.ఎస్ పార్టీ నాయకులు, బాధిత కుటుంబలు అయిన గాయి సమ్మక్క , కంచర్ల రవీందర్ దూరిశెట్టి పెద్ద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ లకు ఒక్కో కుటుంబానికి 50కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్.ఆర్. ఆర్ఫౌండేషన్ అధినేత, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, స్థానిక పార్టీ ముఖ్య నాయకులు బొమ్మెర వీరాస్వామి, చిన్నల రాజబాబు, ఆకుల సమ్మయ్య, భాషబోయిన సుధాకర్, ఎండీ అంజాద్ పాషా గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

- స్వచ్ఛంద సంస్థల చేయూత అభినందనీయం
- స్ట్రీట్ కాజ్ గ్రీట్ సంస్థ ఆధ్వర్యంలో రూ.8 లక్షల విలువగల వస్తువుల పంపిణీ
- సామాజిక సేవా దృక్పథంతో చేయూత అందించే వారికి ప్రత్యేక గుర్తింపు గౌరవం
- జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**బచ్చన్నపేట, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ప్రశంసనీయం అని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని రూ.8 లక్షల విలువగల వస్తువులను స్ట్రీట్ కాజ్ గ్రీట్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో జిల్లెల్ల అరుణ జ్ఞాపకార్థం సీహెచ్సి ఆసుపత్రిలో మంచాలు, పరుపులు, ఇతర వస్తువులు, ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో వాటర్లొంటు, జిరాక్స్ మీషన్, గ్రామానికి 70 వీధి దీపాలు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. సామాజిక సేవా దృక్పథంతో చేయూత అందించే వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు గౌరవం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల సిద్ధారెడ్డి, జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, ఆసుపత్రి సూపరెంటెంట్ శ్రీనివాస్, కిసాన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ నిడికొండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వేముల బాలరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, జంగడి విద్యానాద్, తదితరులు పాల్గొన్నారు.

# 50 కేజీల బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**మరిపెడ,నవంబర్22(ప్రజాజ్యోతి)** మరిపెడ పట్టణంలోని సీతారంపురం కాలనీలోని 3వ వార్డుకు చెందిన సోమారపు సామ్రాజ్యం ఇటీవల మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రు నాయక్ ఆదేశాల మేరకు తమ వంతు సహాయకర్థంగా 50 కేజీల బియ్యం,నిత్యావసర సరుకుల ను అందజేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,కాంగ్రెస్ నాయకు లు షేక్ అఫ్జల్,బోరా గంగయ్య, బల్లెం రవి,భయ్యా లింగయ్య, అనంతగిరి రవి,గడ్డం మల్సూర్,తగురు శీను,గోరే,అప్సర్, సర్వర్, జనక ముత్తయ్య,గంగుల వెంకటేష్,ప్రమోద్,లెజెండ్ పరశురాములు, యాకూబ్ పాషా, హన్మకొండ రంగన్న తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 6న జన సభను విజయవంతం చేయండి

* సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీజిల్లా కార్యదర్శిమారపెల్లి మల్లేష్



**టేకుమట్ల నవంబర్22 ప్రజాజ్యోతిన్యూస్** మండలకేంద్రంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలోకరపత్రం ఆవిష్కరించినసిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీజిల్లాకార్యదర్శి మారపెల్లి మల్లేష్. ఈ సందర్భంగామాట్లాడుతూవరంగల్ నగరంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీపీపుల్స్ మార్చ్ జనసభను వచ్చే నెల డిసెంబర్6న నిర్వహిస్తున్నాము. దేశంలో ఒకరకంగా ఎమర్జెన్సీ అమలవుతున్న పరిస్థితిఫాసిస్టుశక్తుల ప్రమాదంపెరుగుతుంది పోరాడిసాధించుకున్న తెలంగాణలోప్రజల ఆకాంక్షలునెరవేరలేదు ఈనేపథ్యంలోవరంగల్ జనసభకుఅన్నివర్గాల ప్రజలుఅధికసంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లాకమిటీసభ్యులు చిట్యాలసదానందం, సాదాశ్రీనివాస్,కార్మిక సంఘనాయకులు పొన్నంబుచ్చయ్య, శంకరాభరణం, స్వామి, సారయ్య,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంతి అవియుక్త్ రెడ్డి ఎయిర్పోర్టులో స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నర్సంపేట/ప్రజాజ్యోతి** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, తనయుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి ఉన్నత చదువుల నిమిత్తం అమెరికా వెళ్లి తిరిగి నేడు స్వదేశానికి విచ్చేస్తున్న సందర్భంగా వారికి హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో స్వాగతం పలికిన ప్రముఖ వ్యాపారవేత్త నవీన్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, రుద్రగూడెం మాజీ ఉపసర్పంచ్ బైకని శివకోటి,యూత్ కాంగ్రెస్ నాయకులు కదురు కార్తీక్

## ఇన్ఫార్మర్‌ల నెపంతో ఇద్దరిని హత్య చేసిన మావోయిస్టులు

* హెచ్చరించిన మారలేదంటూ లేఖ విడుదల



**వాజేడు, ప్రజాజ్యోతి:** మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని పెనుగోలు కాలనీ(జంగాలపల్లి) గ్రామంలో ఇద్దరు వ్యక్తులను పోలీస్ ఇన్ఫార్మర్ ల నెపంతో మావోయిస్టులు గొడ్డలితో కిరాతకంగా నరికి చంపిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీ(జంగాలపల్లి) గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుల్లో ఒకరైన ఉయిక రమేష్(32) పేరూరు గ్రామపంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్నాడని, ఇదే గ్రామానికి చెందిన ఉయిక అర్జున్(38) అను వీరిద్దరిని వారి వారి ఇంటి వద్ద నిద్రిస్తుండగా సుమారు రాత్రి 11 గంటల సమయంలో సాయుధులైన ఆరుగురు మావోయిస్టులు రెండు గ్రూపులుగా విడిపోయి ఇద్దరిని ఒకే సమయంలో గొడ్డలితో నరికి హతమార్చారు. ఉయిక అర్జున్ అక్కడికక్కడే మృతి చెందగా ఉయిక రమేష్ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా కుటుంబ సభ్యులు 108 వాహనం సహాయంతో ఏటురునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఉయిక రమేష్ భార్య రాంబాయి, ఉయిక అర్జున్ భార్య సావిత్రిలు హతమార్చడానికి వచ్చిన మావోయిస్టులను వదిలిపెట్టమని ప్రాధేయపడిన వదిలిపెట్టకుండా వారిని పక్కకు నెట్టి గొడ్డలితో అతి కిరాతకంగా తలపై మొది హతమార్చారని కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తూ బోరున విలపించారు. ఎలాంటి తప్పు చేయకపోయినా మావోయిస్టులు ఇంతటి ఘాతకానికి పాల్పడడంతో మా కుటుంబాలు వీధిన పడ్డాయని అన్నారు. మృతిచెందిన ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి ముగ్గురు, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఒకేరోజు ఇద్దరు వ్యక్తులను మావోయిస్టులు హతమార్చడంతో ఏజెన్సీ ప్రాంతవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

**ఘటన స్థలంలో మావోయిస్టుల లేఖ విడుదల**

ఈ ఇద్దరు వ్యక్తులు పోలీసులకు ఇన్ఫార్మర్లుగా మారి గత కొద్ది సంవత్సరాలుగా మావోయిస్టుల కదలికలను పోలీసులకు చేరవేస్తూ మావోయిస్టులపై దాడులకు కారకులు అయ్యారని, పలుమార్లు హెచ్చరించిన పద్ధతి మార్చుకోకపోవడంతో హతమార్చడం జరిగిందని లేఖలో పేర్కొని, మావోయిస్టు పార్టీ వాజేడు,వెంకటాపురం ఏరియా కార్యదర్శి శాంత పేరుతో లేఖను సంఘటన స్థలంలో వదిలి వెళ్లారు.



## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 22, (ప్రజాజ్యోతి): దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని నేతాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల పిలుపు మేరకు ఏర్పాటు చేసిన పడి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన, సేవాభావం అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. మహా పడి పూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో నేతాపురం గ్రామమంతా మార్మోగింది. మహ పడిపూజ మహోత్సవానికి అయ్యప్ప స్వాములు, ఆంజనేయ, శివ స్వాములు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని భజన, భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో గురుస్వామి బాసిరెడ్డి జానారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గాలి సైదిరెడ్డి, విజయ్, కుటాల శివ, లెంకెల సీతారం రెడ్డి, చల్లా మురళీ యాదవ్, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, శివ స్వాములు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లాలు నాయక్ ను పరామర్శించిన జానారెడ్డి

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 22, (ప్రజాజ్యోతి): తిరుమలగిరి సాగర్ మండలంలోని తునికినూతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటావత్ లాలూ నాయక్ గత కొన్నిరోజులుగా అనారోగ్యం బారిన పడిన విషయాన్ని తెలుసుకున్న మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి లు



పరామర్శించారు. ఈ సందర్భంగా జానారెడ్డి, లాలూ నాయక్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని, తొందరగా కోలుకొని తండా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు గడ్డం సాగర్ రెడ్డి, పగడాల నాగరాజు, మాజీ సర్పంచ్ బూడిద కొండలు, మాజీ ఎంపీటీసీ శౌరి, నాగేందర్, బిచాలు, శంకర్, నాగులు, మాన్య, లిమ్మ, లక్పతి, ముని, బాలకృష్ణ, శ్రీరామ్, కిషన్, లాల్ సింగ్, మైలాల్, చందు, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలి

### మునుగోడు నియోజకవర్గ మాలల సమన్వయకర్త మహేశ్వరం కృష్ణయ్య

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 22, (ప్రజాజ్యోతి) : డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గం మాలల సమన్వయకర్త మహేశ్వరం కృష్ణయ్య మాల పిలుపునిచ్చారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల సింహ గర్జన సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేశ్వరం కృష్ణయ్య మాల మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా మాలలంతా సంఘటితమై పోరాటం



చేయాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా మాల, మాదిగలు సోదరుల మాదిరిగా కలిసిమెలిసి జీవించే వారన్నారు. కొందరు మాదిగలు మాలలపై తప్పుడు ప్రచారం చేస్తూ విడగొడుతున్నారని ఆరోపించారు. మాల సామాజిక వర్గం తక్కువ ఉందని ప్రచారం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేస్తున్నారని తెలిపారు. మాలలంతా ఐక్యంగా ముందుకు వచ్చి బల నిరూపణ చేసుకోవలసిన సమయం ఏర్పడిందన్నారు. మాలల హక్కులను కోల్పోయే ప్రమాదం నుంచి మేల్కోవాలన్నారు. అందుకే హైదరాబాదులో నిర్వహించే సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయడానికి తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు బల్లెం రామస్వామి, గుండమల్ల మల్లేష్, మహేశ్వరం స్వామి, గుండమల్ల బాలకృష్ణ, గుండమల్ల రమేష్, మందుగుల శ్రీనివాస్, ఈసం శ్రీనివాస్, కట్టా నర్సింగరావు, గుండమల్ల బలరాం, సరిపల్లి సత్యనారాయణ, గుండమల్ల లింగస్వామి, కట్ట బౌరేష్, ఏం గాలయ్య, చల్లా శ్రీనివాస్, జి కిరణ్, ఎస్ క్రాంతి, జి హరీష్, నాగరాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మల్లెల ఫౌండేషన్ చేయూత

ఆలేరు, నవంబర్ 22 (ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన 12వ వార్డుకు చెందిన పొన్నం నరసమ్మ కుటుంబ సభ్యులను మల్లెల ఫౌండేషన్ చైర్మన్ మల్లెల శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా నరసమ్మ కుటుంబ సభ్యులకు మల్లెల ఫౌండేషన్ తరపున 50 కేజీల బియ్యాన్ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొన్ని మల్లేష్, చిమ్మి ప్రభాకర్, ఎండి జలీల్, జల్లి నాగరాజు తదితరున్నారు.



# దేశంలోనే అగ్రభాగాన తెలంగాణ రాష్ట్రం

### రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనబడుతుంది

- ధాన్యం సేకరణలో ఎంతో పురోగతి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అభిప్రాయాలను తెలపాలి
- దిశా సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కేంద్ర నిధులను తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా
- ఎంపీ రఘువీర్ రెడ్డి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం అనేక అంశాలలో దేశంలోనే అగ్రభాగాన ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సంఖ్య మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ హాయంలో ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనబడుతున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. దాన్యం సేకరణలో గతంలో



అస్తవ్యస్త విధానాల వల్ల 50 వేల కోట్ల రూపాయల బాకీ పడగా, ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వానాకాలం ధాన్యం సేకరణలో ఎంతో పురోగతి ఉందని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం అగ్ర భాగాన నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు తీర్చేందుకు సమస్యలను జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు . రాష్ట్రంలో ఈ సంవత్సరం 40 లక్షల ఎకరాలలో సన్నధాన్యాన్ని పండించడం జరిగిందని, ధాన్యంతో పాటు, సమగ్ర కుటుంబ సర్వే తదితర అంశాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందన్నారు. ఎందులోనూ గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం వెనుకబడి లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దేశవ్యాప్తంగా 780 జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలపై తమకు అభిప్రాయాన్ని తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశాలను క్రమం





తప్పకుండా నిర్వహించి సమస్యల పై మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సరైన విధంగా వినియోగించుకునేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ ద్వారా సాధ్యమైనన్ని కేంద్ర నిధులను జిల్లాకు తీసుకువచ్చి జిల్లా అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా సుమారు 92 ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ వాటి ద్వారా జిల్లా ప్రజలు పొందే లబ్ధి తక్కువగా ఉందని, అయితే ఈ కమిటి ద్వారా పూర్తిస్థాయిలో నిధుల వినియోగానికి కృషి చేసేందుకు జిల్లాలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల ద్వారా కృషి చేస్తామని, ఎప్పటికప్పుడు సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి నిధులు తీసుకొస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో అమలు చేసి గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు. వ్యవసాయంపై సమీక్ష సందర్భంగా ఆయిల్ పామ్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, జిల్లాలో




వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

- అధికారంలో ఉండి కూడా మేలు చేయలేకపోయాం
- అధికారులు ఫీల్డ్ లో ఉండటం లేదు
- ఎమ్మెల్యేల ఆవేదన

దిశా సమావేశంలో పాల్గొన్నమిర్యాలగూడ, నాగార్జునసాగర్, తుంగతుర్తి, నకిరేకల్, దేవరకొండ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్



రెడ్డి, మందుల శామ్యూల్, వేముల వీరేశం, బాలు నాయక్ లు మాట్లాడుతూ అధికారంలో ఉండి కూడా రైతులకు మేలు చేయలేకపోయామని, ధాన్యాన్ని అగ్గువకు అమ్ముకోవాల్సి దుస్థితి ఏర్పడిందని, మిల్లర్లు రైతులను చాలా దోపిడీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు ఉన్న ఏం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అధికారులు ఎవరూ కూడా ఫీల్డ్ లో ఉండటం లేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ఫీల్డ్ లో ఉంటేనే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు మార్కెట్ లో ధాన్యాన్ని అమ్మే సమయంలో మిల్లర్లు క్వాలిటీ లేదని కొర్రీలు పెడుతూ రైతులను నష్టాలపాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు నష్టాన్ని చేకూర్చే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మిల్లర్ల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులకు పరిహారం ఇచ్చేలా చూడాలని కోరారు. ఇందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయిల్ పామ్ తోటల పెంపకం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు మనసుపెట్టి అవగాహన కల్పిస్తే ఆయిల్ పామ్ తోటలు పెంచేందుకు మంచి అవకాశం కలుగుతుందని, ఎక్కడ వీలైతే అక్కడ ఆయిల్ పామ్ తోటలు పెంచాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందుకు బాధ్యత తీసుకోవాలని, దేశంలో ఎక్కువగా వరి పండిస్తున్నది తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే కాంట్రాక్టర్ రద్దు చేస్తామని ఆయన పతంజలి స్వచ్ఛంద సంస్థను హెచ్చరించారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

పౌరసరఫరాలు, ఉద్యాన, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష జరిగింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# కన్న కొడుకు మోసం చేశాడు

### మోసం చేసి రాయించుకున్న ఆస్తులు ఇప్పించండి
### కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడం బాధాకరం
### మీడియా ఎదుట వృద్ధురాలు భాగ్యమ్మ ఆవేదన

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: కన్న కొడుకని విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకుడిని చేస్తే మోసం చేసి ఆస్తులు రాయించుకున్నాడని, అధికారులు అక్రమంగా రాయించుకున్న ఆస్తులను తిరిగి తనకు ఇప్పించాలని కోరుతూ లక్ష్మల్ల భాగ్యమ్మ రోధిస్తూ శుక్రవారం మీడియా ఎదుట వేడుకుంది. హృదయ విదారకమైన ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా గోవిందాపురం గ్రామానికి చెందిన లక్ష్మల్ల భాగ్యమ్మ, పుల్లయ్య దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు పూర్తి మానసిక వైకల్యంతో బాధపడుతున్నాడు. భాగ్యమ్మ భర్త 2023లో చనిపోయాడు. మూడో కుమారుడు శేఖర్ తండ్రి బతికి ఉన్న సమయంలో వేరే చోట ఉండి ఆయన చనిపోగానే ఇంటికి వచ్చాడని భాగ్యమ్మ చెప్పారు. చదువురానితనకు మాయమాటలు చెప్పి చిన్న కుమారుడు శేఖర్ మునగాల మండలం కుక్కిరేణి గ్రామ రెవెన్యూ పరిధిలోని నాలుగు ఎకరాలు, హుజూర్నగర్ లోని నాలుగు ఎకరాల భూమిని తన పేరుపై పట్టా చేయించుకున్నాడని ఆమె రోదిస్తూ చెప్పారు. ఈ విషయం తన రెండో కుమారుడు గుర్తించి నిలదీయగా తాను ఆస్తిని తిరిగి ఇవ్వనని తెగేసి చెబుతున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడు చేసిన మోసంపై తనకు న్యాయం చేయాలని 80 ఏళ్ల వయసులో ప్రజావాణిలో సూర్యాపేట కలెక్టర్ కు రెండుసార్లు, హుజూర్నగర్ ఆర్డీవోకు, కోదాడ ఆర్డీవోకు, తాసిల్దార్ కు, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసిన తనకు న్యాయం చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఇక్కడ న్యాయం జరగక పోవడంతో హైదరాబాద్ వెళ్లి ప్రజావాణిలో ఫిర్యాదు




చేయడంతో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007 ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వినోద్ ను, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించినా తనకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని వృద్ధురాలు భాగ్యమ్మ రోదిస్తూ చెప్పారు. అధికారులు ఇప్పటికైనా తనకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి కన్న కొడుకు మోసం చేసి తనపై రాయించుకున్న ఆస్తులను తిరిగి తనకు ఇప్పించాలని ఆమె కోరారు.

## ‘వీ వాంట్ టీచర్’- ఇంగ్లీష్ ఫ్యాకల్టీగా సతీష్ సార్ ను మళ్లీ నియమించాలి

### సెక్రటరీ సార్.. మా మనవి వినండి

### టీజీఆర్జేసి సెక్రెటరీకి తుంగతుర్తి పాఠశాల విద్యార్థుల వినతి

తుంగతుర్తి, నవంబర్ 22, (ప్రజా జ్యోతి): తాము ఎంతో అభిమానించే టీచర్ ను బదిలీ చేయవద్దని, సెక్రటరీ సార్ దయచేసి మా మనవి వినండి, మళ్లీ సతీష్ సార్ ను ఇంగ్లీష్ ఫ్యాకల్టీగా ఉంటే ఆయన బోధన మాకు ఎంతో ఉపయోగపడుతుందని తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల /జూనియర్ కాలేజ్ విద్యార్థులు గురుకుల సెక్రటరీకి మొరపెట్టుకుంటున్నారు. ఆ పాఠశాలలో పనిచేస్తున్న పిజిటి సతీష్ సారు ను బదిలీ చేయవద్దని శుక్రవారం సొసైటీ కార్యదర్శి విద్యార్థులు వినతి పత్రం రాసి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ... మా సార్ మీద కావాలని కొంతమంది పుకార్లు పుట్టించి విద్యార్థులకు సారు పై చెడు అభిప్రాయం వచ్చే విధంగా చేశారని, కానీ మా దృష్టిలో ఆ సారు ఎప్పుడు మంచివారే అని అన్నారు. ఆయనపై ఏ విద్యార్థులు ఫిర్యాదు చేయలేదని, కొందరు సిబ్బంది కొంతమంది విద్యార్థులను ప్రభావితం చేసి ఆయన పేరు చెడగొట్టే ప్రయత్నం చేశారని అన్నారు. సార్ అంకితభావంతో మాకు పాటలు చెప్పేవారని, మాకు ఎక్కడ అర్థం కాలేదు అక్కడ ఓపికతో అర్థం చేసుకునేలా మమ్మల్ని గైడ్ చేసేవారని అన్నారు. సారు బోధన వల్లే విద్యార్థులు ఇంగ్లీషులో 100% ఉత్తీర్ణత సాధించగలిగారన్నారు. సార్ ఎప్పుడు మాకు అండగా ఉండేవారని ఇబ్బందులు వస్తే మాతో మాట్లాడి అట్టి సమస్యను పరిష్కరించే వారిని అలాంటి సారు ను దయచేసి ఇక్కడి నుండి పంపించొద్దని వేడుకుంటున్నారు.



## ఘనంగా హజరత్ లాల్ షావలి బాబా దర్గా పంఖ ఊరేగింపు

భువనగిరి,నవంబర్ 22(ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణం లోని సమద్,చౌరస్తా వద్ద గల దర్గా హజరత్ లాల్ షా వలి బాబా దర్గా పంఖ ఊరేగింపు,ముత వల్లి దర్గా,సేవకులు ఎండీ ఇంతియాజ్ ఎండీ



ఇస్తియాక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చడం జరిగింది. ఈసందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రతి,సంవత్సరం లాగా ఈ సంవత్సరం,కూడ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే ఉర్సు ఉత్సవాలకు,సహకరించిన మున్సిపాలిటీ అధికారులకు సిబ్బంది కి,మరియు పోలీసు, బందోబస్త్ కలిపించిన అధికారులకు,ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పంఖ,కార్యక్రమం లో ఎండీ తాహేర్ ఘోరి, ఎండీ ఎండీ సలావొద్దీన్,ఎండీ ఫయాజ్,రెయ్యాన్,మొఖ్తార్ కాఎరా నాజ్,రిదా, మరియం, ఎండీ ఆదిల్,ఎండీ రాషెద్ మౌలానా నసీమ్,షకీల్ హాజీ, బాబా,జావీద్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 22, (ప్రజాజ్యోతి): గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన తిరుమలగిరి సాగర్ మండలంలోని జమ్మనకోట తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం జమ్మనకోట తండా పరిధిలోని కృష్ణా నది లో మృతదేహం తేలుతున్న సమాచారాన్ని అందుకుని మృతదేహాన్ని బయటకి తీయించారు. మృతుడు వయసు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని పేర్కొన్నారు. నీలిరంగు గీతలు కలిగిన చొక్కా, ఆరంజ్ రంగు బనియన్, తెలుపు రంగు పంచె కట్టుకొని, మృతుడి కాళ్లకు నీలం రంగు నైలాన్ తాడుతో కట్టి ఉన్నాయని తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్ 8712670199 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.



# సీఎంఆర్ యఫ్ చెక్కుల పంపిణీ చేసిన షబ్బీర్ అలీ



కామారెడ్డి బ్యూరో, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) కామారెడ్డి పట్టణము లోని విద్యానగర్ కు చెందిన ప్రియ శైలేష్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వెలు, 56 వెలు రెండు చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కౌన్సిలర్ అన్వర్ అహిమద్, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అధ్యక్షులు పంపరి లక్ష్మన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

* రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ
* కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
* నందిపేట, డొంకేశ్వర్ లో కొనుగోలు కేంద్రాలు పరిశీలన



ప్రజాజ్యోతి , నిజామాబాద్ బ్యూరో : ఖరీఫ్ -2024 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలు ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. డిసెంబర్ మొదటి వారం లోపు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నందిపేట మండల కేంద్రంతో పాటు డొంకేశ్వర్ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. కేంద్రాలలో మౌలిక సదుపాయాలను, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. కాంటా సందర్భంగా ఒక్కో బస్తాలో ఎంత ధాన్యం తూకం చేస్తున్నారు, బస్తాలపై కొనుగోలు కేంద్రం వివరాలు, ధాన్యం రకం తదితర వివరాలను పొందుపరుస్తున్నారా లేదా అన్నది గమనించారు. రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట ఏమైనా కోతలు విధిస్తున్నారా అని ఆరా తీయగా, ఈ సీజన్లో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఎలాంటి కోతలు అమలు చేయడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేవని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ సజావుగానే జరుగుతోందని సంతృప్తి వెలిబుచ్చారు. కొనుగోలు కేంద్రాలు వద్ద రైతులు నిరీక్షించకుండా క్రమపద్ధతిలో ధాన్యం బస్తాలను తూకం జరిపించాలని, వెంటదివెంట ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. సన్న ధాన్యానికి సంబంధించి సంపూర్ణ వంటి రకాలను సైతం మండల వ్యవసాయ అధికారి ధృవీకరణతో ఫైన్ వెరైటీ కింద కొనుగోలు చేయవచ్చని సూచించారు. జిల్లాలో ఈసారి 670 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా జరిపిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించామన్నారు. నిర్ణీత గడువు లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని, సన్నలకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు సైతం రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అవుతున్నాయని వివరించారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా అందరి సహకారంతో జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను సాఫీగా నిర్వహిస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్‌టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# మొరం రోడ్డు పనులు ప్రారంభం



రెంజల్, నవంబర్ 22(ప్రజాజ్యోతి ): రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల పెద్దమ్మ గుడి నుండి పెద్దవాగు వరకు మొరం రోడ్డు పనులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాయకులు ఈ రోడ్డును వేయిస్తామని చెప్పారే కానీ ఎవ్వరు కూడా దీన్ని ఏనాడు ముట్టుకున్న పాపాన పోలేదని ఈ సందర్భంగా తెలియజేశారు. కానీ మన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు రైతులు తమ పొలాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని గమనించి మొరం రోడ్డును సాంక్షన్ చేయించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.

గ్రామానికి మొరం రోడ్డు వేయిస్తున్న సందర్భంగా గ్రామ ప్రజ ల తరపున ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జావిదోద్దీన్,ఓబీసీ సెల్ మండలాధ్యక్షుడు నితిన్, హాజీఖా న్, సొసైటీ డైరెక్టర్ సాయిలు, చేంద్రశేఖర్,భూమేష్, సాయి లు,నారాయణ, అనిల్, రాకేష్,లక్ష్మణ్, గంగాధర్,పోశెట్టి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కమల్ షా బియాబాని దర్గాలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

ప్రజా జ్యోతి , నిజామాబాద్ బ్యూరో : నిజామాబాద్ నగరం లోని కంఠేశ్వర్ ప్రాంతంలో గల హజ్రత్ కమల్ షా బియాబాని (ఆర్ఏ)లో ఉర్సు ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ సజ్జద్ నషీన్ ఇంటి నుంచి మంగళవారం సాయంత్రం సందర్ చాదర్ తీసుకుని కంఠేశ్వర్ ప్రాంతంలో ఊరేగించారు. ఈ ఉత్సవాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయి. ఈ ఊరేగింపులో దారి పొడవున భక్తులు దర్శించుకుని భక్తితో ప్రార్థనల లో మునిగారు. ఊరేగింపు తిరిగి రాత్రి దర్గాకు చేరుకుని సందల్ మాలి చేశారు. ఆ తర్వాత సమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్ వంశస్తుడు మహ్మద్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి యేటా ఈ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మహ్మద్ ఖాదర్ వంశస్తులు అందరూ కలిసి ఆల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సజ్జద్ నషీన్ గా ప్రకటించారు. ఈ ఉత్సవాల్లో మహ్మద్ అబ్దుల్ అజీజ్, ఖాజామొయినుద్దీన్, జహీర్ హైమద్ ఆలీ, ఎం.ఏ.ఆఫీజ్ , కె. మోయిజ్, ఎం.ఏ.ఖాదీర్, కె.నసీయొద్దీన్, సమీర్ హైమద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహణ



రాజంపేట నవంబర్ 22 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని విద్యా వనవుల పాఠశాలలో శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఫిజియోథెరపీ వైద్యుడు నవీన్ సాయి ఆధ్వర్యంలో పలు రకాల ఫిజియోథెరపీ పరీక్షలు చేయడం జరిగింది. విద్యార్థులకు అవసరమైన శారీరక వ్యాయామాలు వివరించి, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా నవీన్ సాయి మాట్లాడుతూ, దివ్యాంగులు ఎలాంటి భయాందోళనకు లోనుకావద్దు. ఇంటి వద్ద ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ వ్యాయామాలు చేస్తే మంచి ఆరోగ్య పరిస్థితిని పొందవచ్చు అని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ పూర్ణచంద్రం, మహేశ్వరి, దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆపరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలి

-మండల ప్రత్యేక అధికారి రత్నం



నాగిరెడ్డిపేట్, నవంబర్22(ప్రజాజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లు డేటా నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రత్నం అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నమోదు చేస్తున్న డేటా ఎంట్రీని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే వివరాలు గోప్యంగా ఉంచాలని దరఖాస్తు ఫామ్ లను జాగ్రత్తగా ట్రంక్ పెట్టెలో భద్రపరచాలన్నారు.సమగ్ర కుటుంబ సర్వే లో సేకరించిన సమాచారాన్ని డేటా ఆపరేటర్లు నిబద్ధతతో బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు.అనంతరం సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ విధానాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలని వారికి ఆదేశించారు. ఆమె వెంట ఎంపీడీవో ప్రభాకర్ చారి ఉన్నారు.

# ఆన్లైన్ లో సర్వే వివరాల నమోదులో తప్పిదాలు చేయొద్దు

* కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



ప్రజాజ్యోతి, నిజామాబాద్బ్యూరో : ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నందిపేట మండల పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని కలెక్టర్ ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్ ను జతపరుస్తూ, వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని అన్నారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, శిక్షణ సందర్భంగా సూచించిన అంశాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

# ఈనెల 24, 25న సిపిఎం పార్టీ కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి రమేష్ బాబు.

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఈ నెల 24 మరియు 25వ తేదీల్లో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తలకు రెండు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి ఏ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను బోధించటానికి రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కేంద్రం నుండి బుర్రి ప్రసాద్, బండారు రవికుమార్, మరియు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ హాజరవుతున్నారని. ఈ శిక్షణ తరగతులలో పార్టీ మౌలిక సూత్రాలను, రాజకీయ విధానాన్ని, పార్టీ కార్యకర్తల కర్తవ్యాలను బోధించడం జరుగుతుందని సదనుగుణంగా పార్టీ కార్యకర్తల్లో రాజకీయ నిబద్ధత పెరిగి మరింత చురుకుగా పని చేయటానికి వీలవుతుందని. అందువల్ల పార్టీ కార్యకర్తలు తప్పనిసరిగా ఈ రాజకీయ శిక్షణ తరగతులకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్లాసుల తదనంతరం తదనంతరం ఏరియాల వారిగా పార్టీ సభ్యులకు మరొక దఫాలో నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆర్మూర్ నారాయణ పాఠశాల విద్యార్థి ఎంపిక



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: ఈ నెల 23 నుండి 25 వరకు మెదక్ జిల్లాలోని మాసాయి పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న 9వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాలుర ఛాంపియన్ షిప్ కు ఆర్మూర్ నారాయణ హై స్కూల్ విద్యార్థి రీషి అత్రేయ ఎంపి కైనట్లు పాఠశాల పీఈటీలు మోహన్,మీనా తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని తెలంగాణ నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జోన్ ఏజీఎం,శివాజీ, ప్రిన్సిపల్ రజనీ కుమారి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# నేడు పట్టణంలో విద్యుత్ అంతరాయం

ఎల్లారెడ్డి నవంబర్ 22 (ప్రజా జ్యోతి ) నేడు ఎల్లారెడ్డి పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏ.ఈ వెంకట స్వామి శుక్రవారం తెలిపారు. నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఎల్లారెడ్డి టౌన్ , పెద్దరెడ్డి, మత్తమల్ పరిధిలోని 33/11 కేవీ గ్రామాల్లో విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుందన్నారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతోందని ఏ ఈ తెలిపారు. విద్యుత్ గృహ,గృహేతర వినియోగదారులు సహకరించ గలరని కోరారు.

# దేశరత్న అవార్డు స్వీకరించిన అలుక కిషన్

ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో : ప్రముఖ సామాజిక కార్యకర్త, సాంఘిక సంక్షేమానికి చేసిన విశేష కృషికి అలుక కిషన్ కుప్రతిష్టాత్మక దేశరత్న అవార్డుతో సత్కరించారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన దేశ్ రత్న అవార్డు, దిగ్గజ పరోపకారి రతన్ టాటా పేరు మీద దేశం యొక్క సామాజిక నిర్మాణానికి గణనీయమైన, శాశ్వతమైన కృషి చేసిన వ్యక్తులను సత్కరించింది. ఇందులో భాగంగా నిజామాబాద్ టీజీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ కు దేశ్ రత్న అవార్డును ప్రధానం చేశారు. సామాజిక న్యాయం, సమాజ అభ్యున్నతికి అంకితమైన కొత్త తరం మార్పుదారులను ప్రేరేపించేందుకు ఈ అవార్డు లక్ష్యమన్నారు. ఈ వేడుకలో అందించబడిన ఈ అవార్డు, సామాజిక కార్యరంగంలో భారతదేశం యొక్క అత్యున్నత గుర్తింపులలో ఒకటని, దివంగత గొప్ప సామాజిక కార్యకర్త రతన్ టాటా జీ జ్ఞాపకార్థం అందించబడిందన్నారు. ఈ సందర్భంగా అలుక కిషన్ మాట్లాడుతూ భారతదేశం యొక్క సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో సమిష్టి చర్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ తన గురువులు, సహచరులు తాను పనిచేసిన సంఘాలకు కిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు" నాది మాత్రమే కాదని, జీవితాలను మార్చడంలో నాతో పాటు పనిచేసిన ప్రతి వ్యక్తికి చెందినది అని ఆయన చెప్పారు. దేశ్ రత్న అవార్డు లభించడం సామాజిక మార్పులో భారతదేశం యొక్క ప్రముఖ స్వరంలో ఒకరిగా , అసంఖ్యాక పేద వర్గాలకు ఆశాజ్యోతిగా అతని స్థానాన్ని మరింత పటిష్టం చేసిందన్నారు.ఈ అవార్డు ప్రదానోత్సవానికి ప్రముఖ మంత్రులు, బాలీవుడ్ తారలు, సామాజిక కార్యకర్తలు, పారిశ్రామికవేత్తలు, మేధావులు ఈ విశిష్ట సమావేశానికి హాజరయ్యారు.




# విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలి అదనపు కలెక్టర్ వి.విక్టర్

కామారెడ్డి బ్యూరో, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ వి.విక్టర్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆయన సందర్శించారు. మధ్యాహ్నం భోజన పథకం క్రింద విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, నాణ్యతగా, రుచికరమైన భోజనం పెట్టాలని అన్నారు. బియ్యం, పప్పులు, కూరగాయలు ఒకటికి రెండు సార్లు కడగాలని తెలిపారు. వంట వండే సమయంలో ఏమైనా అందులో పడకుండా ఎప్పటికప్పుడు మూతలు పెట్టాలని, వంట తయారు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని వంటలు తయారు చేసే కుక్ లకు తెలిపారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొని తయారుచేసే వంటకాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు భోజనం అందించే సమయానికి ముందు వార్డెన్ ఆ వంటకాన్ని రుచి చూడాలని తెలిపారు. ఆయన వెంట హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

* బోనాలు తీసి అమ్మవారికి నైవేద్యం సమర్పించిన భక్తులు

ఎల్లారెడ్డి నవంబర్ -22(ప్రజా జ్యోతి ) శ్రీశ్రీశ్రీ పుట్ట ఎల్లమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం గౌడ సంఘం అధ్యక్షులు బాలకిషన్ గౌడ్ అధ్యక్షతన బోనాల పండుగ నిర్వహించడం జరిగింది. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు వస్త్రాల సమర్పించి బోనాలు తీశారు. ఎల్లారెడ్డి పట్టణంలో అందరికీ అష్టైశ్వర్యాలు ఆరోగ్యానికి ప్రసాదించాలని అందరి కోరికలు నెరవేరాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఈ కార్యక్ర మం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ ప్రతాప్ గౌడ్ ఈశ్వర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ సుదర్శన్ గౌడ్, సిద్ధి రామ గౌడ్, సతీష్ గౌడ్ రమేష్ గౌడ్, శ్యామ్ గౌడ్, వేణుగౌడ్,వెంకట్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన సదస్సు



**చిన్నకోడూర్, నవంబర్ 22(ప్రజా జ్యోతి):** ఆయిల్ పామ్ పంట సాగుపై అవగహన సదస్సును ఇబ్రహీంనగర్ గ్రామంలో ఎల్లు రవీందర్ రెడ్డి ఆయిల్ పామ్ తోటలో నివసించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏడిఏ పద్మ మాట్లాటుడుతూ ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలను దీర్ఘాకాలికంగా పొందవచ్చని అన్నానరు. 3సంవత్సరాలు కష్టపడితే 25 నుంచి 30 సంవత్సరాల వరకు ఆదాయం పొందుతారని తెలిపారు.పంటకు చీడ పీడలు కూడా చాలా తక్కువగా ఆశిస్తాయని,ప్రకృతి వైపరీత్యాలను కూడా తట్టుకుంటుందని తెలిపారు. పంటకు ఖచ్చితమైన మార్కెటింగ్ సదుపాయం ఉంటుందని, ధరలను ప్రభుత్వమే నిర్ణస్తుందని చెప్పారు. ఇప్పటికే మండలంలో మాచపూర్, మేడిపల్లి గ్రామాలలో ఆయిల్ పామ్ గెలలా ఉత్పతి ప్రారంభమైంది . ప్రస్తుతం ధర టన్నుకు .రూపాయలు.19144/- ఉందని, ఇప్పటి వరకు ఇండోనేసియా,మలేషియా దేశాలలో క్రూడ్ పామ్ ఆయిల్ మీ పెట్రోల్ &డీజిల్ లో 10% కలిపేవారు. ఇప్పుడు దీనిని 40% పెంచారు. దీని వలన మన దేశానికి క్రూడే ఆయిల్ పామ్ దీగుమతి తగ్గుతుంది.అందువలన రాబోయే రోజుల్లో ఆయిల్ పామ్ ధర పెరుగుతుందని తెలిపారు.కావున రైతులు ఆయిలపామ్ పంటను విస్తృతంగా సాగు చేయాలనీ కోరారు. పశువుల పెంటను పంటకు వేసే ముందు మీటర్రీజిమ్ అనిసూప్లై సిలిండ్రంతో ట్రీట్మెంట్ చేసి పంటలు వెయ్యాలని రైతులకు సూచించారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి జయంత్, వ్యవసాయవిస్తరణ అధికారి ప్రశాంత్, ఆయిల్ పని ఫీల్డ్ ఆఫీసర్ అర్చన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

* బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కును
* అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్



**కొమురవెల్లి,నవంబర్ 22, (ప్రజాజ్యోతి)** కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామానికి చెందిన చుంచు రాజుకి ప్రభుత్వం నుంచి మంజూరైన 12000/- రూపాయలు సురాయి వెంకట లక్ష్మి కి ప్రభుత్వం నుంచి మంజూరైన 10000/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు సిఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం వచ్చేలా సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చదరపల్లి నర్సింగరావు జంగలి నవీన్,చుంచు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ సత్యసాయి బాబా చిత్రం వేసిన రామకోటి రామరాజు

* నల్లని ఉలువలతో అద్భుత సాయిబాబా
* 99వ జయంతి సందర్బంగా ప్రత్యేక చిత్రం ఆవిష్కరణ



**రాయపోల్ నవంబర్ 22** ప్రజా జ్యోతి శనివారం జరిగే సత్యసాయి బాబా వారి 99వ జయంతిని పురస్కరించుకొని వినూతన ఆలోచనతో నల్లని ఉలువలను ఉపయోగించి 4రోజులు శ్రమించి భారీ సత్యసాయి బాబా చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సత్యసాయి బాబా చిత్రాన్ని వినూతనంగా చిత్రించి సత్యసాయి మందిరానికి అందిస్తున్నానని తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి భగవంతుని చిత్రాలను ఎన్నో రకాలుగా ఎన్నో ఎన్నో చిత్రించానన్నాడు. భగవంతునికి మించిన సేవా మరొకటిలేదన్నారు. భగవంతుని కరుణ కటాక్షాలు ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏది లేదన్నారు.గత సంవత్సరం నానాలతోనూ, బియ్యంతోనూ, నవధాన్యాలతోనూ, అవాలతోనూ, సునేర్లతోనూ, అద్భుతంగా చిత్రించాను. అద్భుతంగా ఉందని భక్తులు చూసి తరించారు.

# సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలి

* మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం
* విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న 149 మంది ఎస్సీటీపీసి కానిస్టేబుళ్ళు
* ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి
* చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి
* పోలీసు సేవలో ప్రతి ఒక్కరూ అంతర్భాగమే
* జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి)** పోలీసు వ్యవస్థలో విజయం సాధించాలంటే కుటుంబ సభ్యుల సహకారం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 149 మంది ఇందులో 52 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 26 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 56 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు, 15 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈ రోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మ గౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమని అన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ , కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలని. పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతే కాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు కట్టడి చేస్తూ సమాజంలో చెడును నిర్మూలిస్తూ సమాజంలో పోలీస్ విధులు నిర్వహిస్తారు కాబట్టి మీరు చేసే ప్రతీ పనిని సమాజంలో ప్రతీ ఒక్కరు గమనిస్తుంటారని అందుకే మీరు మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలని తెలియజేశారు.

మీ యొక్క సత్ప్రవర్తన, వ్యవహార శైలితో ప్రజల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగము కల్పించడకుండా పోలీసు శాఖ యొక్క పేరు ప్రతిష్టలను పెంచుతారని, ప్రతీ ఒక్కరు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని మనసార భావిస్తానని అన్నారు. జిల్లాకు మరియు మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్ , సాయుధ ధళ డిఎస్పీ . రంగ నాయక్, ఏ.ఓ శ్రీమతి మణి, సూపరింటెండెంట్ వలియా నాయక్,ఆర్.ఐ . శైలేందర్,. అల్తాఫ్, ఆర్. ఎస్.ఐలు .నరేష్, మహిపాల్ మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



* బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఈశ్వర్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఓం ప్రకాష్ గారి అధ్యక్షతన జరిగిన సిద్దిపేట పట్టణంలో జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఈశ్వర్ విశిష్ట అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూ మహనీయుల పూలే అంబేడ్కర్ కాన్సిరాం ఐడియాలజిని ప్రతి ఇంటికి చేరవేస్తూ స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డేగల వెంకటేశ్వర్లు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ఆ ప్రధాన కార్యదర్శి ఇనగందుల శంకర్ జిల్లా కార్యదర్శి కొండల్లో నరేష్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు రమేష్, అసెంబ్లీ ఇన్చార్జ్ పంగబాబు, గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు కానుగుల రమణాకర్, హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు, కనక ప్రసాద్, సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్, నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు కర్రె హరికిరణ్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు గోపాలపురం ప్రసాద్ బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పారదర్శకంగా నిర్వహించాలి

* జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య రాజకీయ, కుల సర్వే 91.31% పూర్తి
* 2,04,624 కుటుంబాలకు సర్వే చేయడం జరిగింది.
* సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ), 22 నవంబర్-2024:** సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ నిర్వహణపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్స్, మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కుటుంబ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, తుది దశకు చేరుకుందని డేటా ఎంట్రీ నిర్వహణలో సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించడం జరిగిందని, చెప్పారు. డేటా ఎంట్రీ నిర్వహించేటప్పుడు కోడింగ్ విధానం పరిశీలించు కోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 91.31% సర్వే పూర్తయిందని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీ ఓస్ పటిష్ట ప్రణాళికల ద్వారా డేటా ఎంట్రీ నిర్వహణకు సహకరించాలన్నారు.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డేటా ఎంట్రీ నిర్వహణకు గాను 369 కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని త్వరితగతిన నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు.ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 న భాచారంలో 50వ ఉర్సు ఉత్సవాలు

**హాజరవుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కరపత్రాలు విడుదల చేసిన కమిటీ**



**మెదక్ (ప్రజాజ్యోతి )** పాపన్నపేట మండలం బాచారం గ్రామంలో 24వ తేదీ నుండి జరుగనున్న 50 వ ఉర్సు ఉత్సవాలకు భక్తులు హాజరై విజయవంతం చేయాలనీ బాచారం దర్గా పీఠాధిపతి సోఫి షా ఎస్దాని శుత్తారి ఖాద్రి పిలుపు ఇచ్చారు. ఆదివారం జరిగే ఉత్సవానికి ముఖ్యఅతిధిగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ హాజరువుతున్నట్టు అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బాచారం దర్గా పీఠాధిపతి సోఫి షా ఎస్దాని శుత్తారి ఖాద్రి కోరారు. బాచారం గ్రామంలో హజరత్ ఆరిఫ్ ఏ కామీళ్ సోఫి షా మహమ్మద్ ఉస్మాన్ అలీ శుత్తారి ఖాద్రి సరమది సర్ మస్త్ ఖలందరి రహమతుల్లా అలై 50 వ ఉర్సు షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉర్సు యొక్క కరపత్రాలను విడుదల చేశారు. ఉర్సు యొక్క గంధం తేదీ 24-11-2024 ఆదివారం సాయంత్రం 5 గంటల అసర్ ప్రార్ధనల నుండి రాత్రి ఇషా ప్రార్ధనల వరకు ఉంటుందన్నారు. మధ్యలో ఫాతెహా కూడా నిర్వహిస్తారని తెలిపారు.తర్వాత భోజనాలు ఏర్పాటు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు .ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ , ఈ ఉర్స్ ఉత్సవాలు శహెజదఏ గులాం నవాజ్ హజరత్ సోఫిషా మహమ్మద్ జాకీర్ హుస్సేన్ జిషాన్ పాషా అల్ మారుఫ్ నవాజ్ అలీ షా ఖాద్రి శుత్తారి సజ్జద నశిన్ సూఫీ నగర్ నిర్మల్ అధ్యక్షత వహిస్తారు. మరియు ఈ ఉర్సు ఉత్సవాల్లో సయ్యద్ కాశిఫ్ పాషా బందనవాజి హైదరాబాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకంగా ప్రసంగిస్తారని తెలిపారు , కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బాచారం దర్గా పీఠాధిపతి సోఫి షా ఎస్దాని శుత్తారి ఖాద్రి పిలుపు ఇచ్చారు.ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవాల కరపత్రాలను దర్గా కమిటీ విడుదల చేసింది.

# ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలి

* శిక్షణ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ), 22 నవంబర్-2024** ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమంపై సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పోవాలని, గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విద్య పునాది గట్టిగా ఉంటే ముందు స్థాయి తరగతులలో ఉద్యోగార్ధనలో సమర్ధులాలుగా వారి ఎంచుకున్న రంగంలో నిష్ణాతులవుతారన్నారు. ప్రతి టీచరు క్రియేటివ్ గా ఆలోచించి పిల్లలకు వివిధ సబ్జెక్టులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృడ సంకల్పంతో ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు. ఇందుకోసం గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చామని ఈరోజు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం యొక్క సారాంశం ను అర్థమయ్యే రీతిలో బట్టి యుజన్లో కాకుండా శాస్త్రవేత్తలు కనుగొన్న సూత్రాలను ఉద్దేశించి గ్రౌండ్ లెవెల్ లో వారితో చేయించాలన్నారు. తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకుని రాబోవు రోజుల్లో శాస్త్రీయ దృక్పథం కలిగిన , విజ్ఞానం విద్యార్థులుగా తయారవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మార్కులతోనే సరిపెట్టు కోకుండా నైపుణ్యాలతో కలిగిన విద్యను అందించాలని చెప్పారు.గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని 20 అంశాలతో రూపొందించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలను రద్దు చేయాలని భాజపా కుట్ర



* 26న జిల్లా,మండల కేంద్రాలలో నిరసనలు
* సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)** కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం అన్నారు .శుక్రవారం నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ సంపద పూర్తిగా తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు.జాతీయ సహజ వనరుల ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు తెగణామ్ముకొంటుంది.డీజిల్,పెట్రోల్,వంట గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరుస్తుంది.పార్లమెంట్ లో మూడు రైతంగ వ్యతిరేక చట్టాలను నిరంకుషంగా ఆమోదించినప్పటికీ రైతంగ, కార్మిక,వ్యవసాయ కార్మికుల సమరశీల సుధీర్ఘ ఉద్యమాలతో ఆ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపశమహరించుకున్నదని గుర్తుచేసారు.అయినా 2016లో నరేంద్రమోడీ పార్లమెంట్ లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికి అమలు కాలేదాన్నారు.కార్మికులు అనేక ఉద్యమాలు చేసి సాధించి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయాలనీ ప్రభుత్వం కుట్ర పనుతుందన్నారు.దేశ వ్యాప్తంగా కార్మికులందరికి కనీస వేతనాలు 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజా,కార్మిక,వ్యవసాయ కార్మికుల కోసం నవంబర్ 26న దేశ వ్యాప్తంగా నిర్వహించే నిరసనలలో పెద్ద ఎత్తున్న పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు అన్నపూర్ణ, నాయకులు రమేష్, అశోక్, మాధవి, రాజేందర్, వసంత, రుబ్లీ, పుష్ప, నాగరాణి, శుఖుర్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మనస్సు చాటుకున్న జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ

* పార్లమెంట్ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి
* మానవ సేవయే మాధవ సేవ
* గ్లోబల్ హాస్పిటల్ లో మహిళకు కంటి ఆపరేషన్



**జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణ టౌన్/( గడి ) మహెల నిరుపేద కుటుంబానికీ చెందిన తహేరా బేగం కంటి సమస్యతో బాధపడుతుంది. ఈ విషయాన్ని (మాడ్గి )హర్షద్ పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం. ఉజ్వల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి సహాయంతో మహిళకు హైదరాబాద్ లోని గ్లోబల్ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు అడగ్గానే సహాయం అందించిన సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి కీ పూలమాలలు, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఇలాంటి గొప్ప వ్యక్తులు సమాజానికి అవసరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ ఆయా మండలాల నాయకులు, మరియు యూత్ కాంగ్రెస్ & యన్.యస్.యూఐ నాయకులు, తహేరా బేగం కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## డిఎస్పీ శ్రీనివాస్ తో కలిసిన బీఎంపీ పార్టీ నాయకులు

పరిగి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి): పరిగి సిఐగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ పరిగి డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వారిని డిఎస్పీ ఆఫీస్ లో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్



గట్యా నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించి డీఎస్పీ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, రాజన్న, ఆనంద్ నాయక్, శంకర్ నాయక్, బాలకృష్ణ నాయక్, పెద్ది రాజు, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

యాలాల్ నవంబర్ 22 ప్రజా జ్యోతి
యాలాల మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను, వరి కొనుగోలు కేంద్రాలను





జైంట్ కలెక్టర్ లింగయ్య నాయక్, సబ్ కలెక్టర్ గౌరీ శంకర్ ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అగనూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకా నిర్వహణపై ఉపాధ్యాయులను, వంట సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. చెన్నారం అక్కంపల్లి గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్ ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలులో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు పూర్తిగా సహకరిస్తున్నారా అని రైతులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంజయ్య మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలో పాల్గొనే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత మాక్ టెస్టులు

– మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే.హనుమంతరావు



వికారాబాద్ ప్రతినిధి, 22(ప్రజా జ్యోతి): తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రూప్-2 పరీక్షల్లో పాల్గొనే మైనారిటీ అభ్యర్థుల (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సి, బౌద్ధులు) కొరకు రెండు ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ లను నిర్వహించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. హనుమంతరావు తెలిపారు. డిసెంబర్ 2,3వ తేదీన అదేవిధంగా డిసెంబర్ 9,10 తేదీలలో ఉదయం, మధ్యాహ్నం ఆఫ్ లైన్ మాక్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అర్హత, ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 29 వ తేదీ లోపు వికారాబాద్ లోని కలెక్టర్ ఆఫీసు నందు గల మైనారిటీ కార్యాలయం, రెండవ అంతస్తు, ఎస్–17 నందు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి తెలిపారు. ఇతర వివరముల కొరకు మొబైల్ నెం: 9912740115 నందు సంప్రదించాలని సూచించారు.

## ర్యాగింగ్ చేస్తే క్రిమినల్ కేసులు



కుత్బుల్లాపూర్ నవంబర్ 22(ప్రజా జ్యోతి ): ర్యాగింగ్‌తో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ, "ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం. ర్యాగింగ్‌లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. అదేవిధంగా, ర్యాగింగ్ తాలూకు నైతిక మరియు చట్టపరమైన ప్రభావాలపై విద్యార్థులకు వివరించి, మంచి విలువలను అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని, ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ డి.ఐ కనకయ్య ,స్. ఐ నాయుడు,స్. ఐ హరీష్,స్.ఐ సత్యనారాయణ,డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, డైరెక్టర్ గోవిందా రెడ్డి,డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, డైరెక్టర్ రమేష్ బాబు మరియు కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: ఎమెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ నవంబర్ 22(ప్రజా జ్యోతి ): మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు,ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా వివిధ శుభకార్యాలు, అయ్యప్ప స్వామి మహా పాడి పూజలకు హాజరు కావాలని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

బషీరాబాద్ నవంబర్ 22 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో శుక్రవారం రోజు



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ రైతులకు వడ్లు కొనుగోలులో ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని, వడ్లకు తాడిపత్రిలు సరిపోయేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు, రైతులతో నేరుగా మాట్లాడడం జరిగిందని ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని సూచించారు.దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తున్నారా సన్నాయి చేస్తున్నారా అని అన్నారు, వడ్లతూకంలో ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని సూచించారు, వడ్ల తేమను పర్సంటేజ్ చూసే మిషన్ పరిశీలించడం జరిగింది, రైతులకు డబ్బులు వారి ఖాతాలో వెంటనే పడేటట్లు ఏర్పాట్లు చేయాలని, వడ్లు నింపడానికి సరిపడే బస్తాలు రైతులకు ఏర్పాటు చేయాలని ఐకెపి మండల అధ్యక్షులకు, సీసీకి ఐకెపి అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేష్, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది,ఐకెపి అధికారులు పద్మారావు వారి సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఎనర్జీ ఎస్ అధికారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపూడి యువతేజ కన్నెస్వామి ఆధ్వర్యంలో ఘనంగా మొదటి పడిపూజ

హయత్ నగర్ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ నేతృత్వంలో అయ్యప్ప మహా పడిపూజ

అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 22 (ప్రజాజ్యోతి)
మర్రిపూడి యువతేజ (కన్నె స్వామి), మర్రిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొదటి మహా పడిపూజ హయత్ నగర్ ప్రియదర్శిని కాలనీ రోడ్ నెంబర్ 10 లో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. హయత్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అయ్యప్ప స్వాములు నేతృత్వంలో ఉదయం నుండి ఘనంగా అయ్యప్ప స్వామికి పూజలు భజన పాటలతో ఆ ప్రాంగణమంతా స్వామియే శరణమయ్యప్ప పాటలతో మోగిపోయింది.అనంతరం అయ్యప్ప స్వాములకు కార్యక్రమానికి విచ్చేసిన అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ మర్రిపూడి యువతేజ ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులందరికీ ఉంటాయని, ఈ సంవత్సరం కన్నె స్వాములు అయ్యప్ప మాల ధరించడం చాలా సంతోషకరమని 41 రోజులు నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని కొలిచి శబరిమల యాత్రకు వెళ్లేవారు తీసుకోవాలనివారు సూచించారు.శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లేవారు ప్లాస్టిక్ వస్తువులు తీసుకువెళ్తే పరిసరాలు కలుషితం అవుతాయని,గురు స్వాముల సూచనల మేరకే శబరిమల యాత్రకు బయలుదేరాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో హయత్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన గురు స్వామి గుజ్జుల జనార్ధన్,



అర్చకులు ప్రవీణ్ శాస్త్రి, గాన కోకిల శ్రీ అచ్యుతం,ఆర్. వెంకట్రావు, ఆర్.రామారావు, ఆర్.కోటేశ్వరరావు, ఆర్. మణిచంద్రరావు,గోపి, తిరుపతిరావు, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వరుణ్, వెంకట్రావు, అయ్యప్ప స్వాములుభారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కార్మికుల జీతాలు పెంచాలి

- ప్రభుత్వాలు మారినా కార్మికుల బతుకులు మారడం లేదు
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి
- ప్రైవేట్ కంపెనీలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి
- ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ

చేవెళ్ల నవంబర్ 22(ప్రజా జ్యోతి): మార్కెట్లో ధరల పెరుగుదలకు అనుకూలంగా కార్మికుల జీతాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామస్వామి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ అధ్యక్షతన ఏఐటీయూసీ మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన కార్మికుల యొక్క జీవితాలు మారడం లేదని మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికుల యొక్క జీతాలు పెరగడం లేదని 2010 నుండి ఇప్పటివరకు వేతన సవరణ చట్టం అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు.
చేవెళ్ల నియోజకవర్గంలో ఎన్నో కంపెనీలు పుట్టుకొస్తున్నాయని కానీ స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి తక్కువ జీతానికి ఎక్కువ పని గంటలు చేయిస్తున్న కంపెనీలపై కార్మిక శాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదన్నారు. ప్రతి కార్మికుడికి 26వేల జీతం ఇవ్వాలని కార్మిక చట్టాలు అమలు చేయని కంపెనీ యాజమాన్యాలపైన అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన




కార్యదర్శి దప్పు, శివయ్య, కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు మంజుల, మీనాక్షి, పద్మ, లలిత, రామచందర్, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొహెడ లో అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ నిర్మాణం

అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 22 (ప్రజాజ్యోతి)
రైతులకు అన్ని వసతులతో కూడిన ఆధ్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నూతన మార్కెట్ నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు పి.ఉదయ్ కుమార్ అన్నారు. తెలంగాణ



ప్రభుత్వం ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులతో కలిసి ఆయన కోహెడలు నూతనంగా చేపట్టబోయే మార్కెట్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది.శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం మరియు సంబంధిత అధికారులతో కలిసి కొహెడ లో చేపట్టబోయే నూతన మార్కెట్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర్ చారి,పాలకవర్గం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన నూతన మార్కెట్ నిర్మాణ డిపిఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలుఅందించారు.అనంతరం అధికారులు పాలకవర్గం సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కొహెడ లో మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడతామని అన్నారు.రైతులకు ఉపయోగపడేవిధంగా అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణం ఉంటుందని అన్నారు దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మార్కెట్ హబ్ గా ఉండేవిధంగా తీర్చిదిద్దుతామని అన్నారు.అదేవిధంగా సమీకృత మార్కెట్ కూడ నిర్మిస్తామనిఅన్నారు.సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వార మంచి ఎగుమతులు దిగుమతులు జరుగుతాయని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయమార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి,అంజయ్య,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు,గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్త,ఇబ్రహీం తో పాటు అధికారులు రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు లక్ష్మణుడు,ప్రాంతీయ సంచాలకులు మల్లేశం,జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, లక్ష్మణ్ గౌడ్, రవీందర్,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహరెడ్డి,హర్ష,విజయ్,మురళి, అధికారులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జీవితం యువత కు స్ఫూర్తిదాయకం

-ప్రొ:జగ్ మోహన్ సింగ్ హైదరాబాద్ పర్యటన పోస్టర్ ఆవిష్కరించిన జర్నలిస్టులు.

కుత్బుల్లాపూర్ నవంబర్ 23(ప్రజా జ్యోతి ) అంకితభావం, ధైర్యంతో భారత యువతకు మార్గదర్శకుడిగా నిలిచి, భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన షహీద్ భగత్ సింగ్ విప్లవకర జీవితం దేశ యువతకు స్ఫూర్తిదాయకం అని సినియర్ జర్నలిస్ట్, కవి మోహన్ బైరాగి అన్నారు. నవంబర్ 26,27తేదీలలో హైదరాబాద్ లో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న భగత్ సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్‌లిపర్యటన కు



సంబంధించిన గోడ పత్రికను పీపుల్స్ న్యూస్ ప్రధాన కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. "కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం తన జీవితాన్ని అర్పించాడాని,చిన్న వయసులోనే ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆసక్తి కనబరిచి విప్లవ మార్గం ఎంచుకొని, బ్రిటిష్ పాలనను ఎదిరించిన భగత్ సింగ్ తన ఆలోచనలతో భారత యువతకు ఆదర్శ%శీ%గా నిలిచాడని" మోహన్ బైరాగి తెలిపారు.ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ హైద్రాబాద్ పర్యటన ను విజయవంతం చేయాలని విద్యార్థులకు, యువతకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టులు శేషారెడ్డి,శ్రవణ్ కుమార్, బాలరాజ్, సాయి, లింగారెడ్డి పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ లో హైడ్రా అధికారుల పర్యాటన

పార్క్ స్థలాల కబ్జాలపై దర్యాప్తు

మేడిపల్లి (ప్రజాజ్యోతి): మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం నాడు హైడ్రా అధికారులు పర్యటించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 3



వ డివిజన్ సత్యనారాయణ పురం,సాయిప్రియా,సాయి ఐశ్వర్య కాలనీల్లోని ప్రభుత్వ భూములు, పార్క్ స్థలాల కబ్జాలపై స్థానిక కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన హైడ్రా అధికారులు శుక్రవారం నాడు పలు కాలనీల్లో పర్యటించి కబ్జాలకు గురైన పార్క్ స్థలాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ స్థానిక కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమీషనర్ అదేశాల మేరకు ఇక్కడ పర్యటించి నిజనిజాలను అడిగి తెలుసుకున్నామని ఇక్కడి పరిస్థితులను అధికారులకు వివరిస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ సత్యనారాయణ పురం,సాయిప్రియా,సాయి ఐశ్వర్య కాలనీల్లో కోట్ల రూపాయల విలువ చేసే పార్క్ స్థలాలను కొందరు కబ్జా దారులు అప్పనంగా నొక్కేయ్యాలని చూస్తున్నారని గతంలో ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన ఎవ్వరూ స్పందించిన దాఖలాలు లేవని ఇప్పుడు హైడ్రా కమీషనర్ కు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు ఇప్పుడు దర్యాప్తు కోసం వచ్చారని ఇప్పటికైనా పార్క్ స్థలాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్ రెడ్డి,దేశగౌని శ్రీనివాస్ గౌడ్,జైహింద్ గౌడ్,మల్లారెడ్డి,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలి

– కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఉన్న డ్రైనేజీ సమస్యను మరోమారు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని



కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో స్థానికులు పారిశుద్ధ్యంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గౌతమ్ నగర్ కు విచ్చేసి స్థానికులతో కలిసి పర్యటించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జవాన్లను పిలిపించి వెంటనే పారిశుద్ధ సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా జలమండలి మేనేజర్ అనిల్ కు ఫోన్ చేసి డ్రైనేజీ మ్యాన్ హెూల్ ను వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, రామానంద్, జగన్, పాండు నాయక్, భాగయ్య, ఆనంద్ గౌడ్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు వద్ద ప్రధాన రహదారిలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ



పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అలాగే పెండింగ్ ఉన్న రోడ్ల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, రాజీ రెడ్డి, పోశెట్టి గౌడ్, వాలి నాగేశ్వరరావు, ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నోములరాజయ్యపల్లి లో "శుక్రవారం సభ"

చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోములరాజయ్య పల్లి అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి



వివరించారు. పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రం లో అందించు ఆరోగ్య లక్ష్మీ భోజనం ,ఐరన్ టాబ్లెట్లు ప్రతి గర్భిణీ తీసుకోవాలన్నారు. ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం పిల్లలకు బరువు, ఆరోగ్య పరీక్షలు చేశారు. ఆరోగ్య మహిళా ప్రోగ్రాం ను మహిళలు వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరగాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, కె.అరుణ, ఆశ కార్యకర్త కె. మంజుల, అంగన్వాడి టీచర్ కదారి సరోజ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పై సాంస్కృతిక సారధి కళాజాత

చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):
జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రమేల సత్పతి ఆదేశాల మేరకు సమాచార,పౌర సంబంధాలశాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారధి కళాబృందం కళాజాత నిర్వహించింది.కొత్తపల్లి, నాగులమల్యాల,ఆసిఫ్ నగర్ గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ, నిరుపేదలకు రెండువందల



యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా కేవలం ఐదువందల రూపాయలకే సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ,మొదటి సంవత్సర కాలంలో 50వేలకు పైగా ఉద్యోగాల కల్పన, స్వయం సహాయక బృందాల ఏర్పాటు, డ్వాక్రా మహిళలకు చేయూత పథకం ద్వారా లబ్ధి, రెసిడెన్షియల్ స్కూల్స్ మెరుగుపరచడం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు మొదలగు పతకాల పై సాంస్కృతిక సారధి కళాకారులు ఆట,పాటలతో ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో కొత్తపల్లి పురపాలక సంఘం కమిషనర్ వేణు మాధవ్ ,కొత్తపల్లి సీనియర్ నాయకులు పొన్నం సత్తన్న , సారధి కళాకారులు దుర్గ%శీ%మురళి, ఓల్లలవాణి, పొద్దుపొడుపుశంకర్, పుల్లశ్రావణ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి, కైరితిరుపతిగౌడ్, సోనీ, సంధ్య,అర్చన,రాధా,ఉదయ ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలి

### ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్

### రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి):
విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు పోటీతత్వం పెంపొందించుకోవాలని




ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఏం సంప్రీత్, ఎస్ నిఖిల్, ఏం వశీకర్,ఈరోజు మెదక్ జిల్లా మాసాయిపేట్ లో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులను చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ లు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించాలని, వివిధ స్థాయి పోటీలలో పాల్గొని విజయాల వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఇష్టమైన క్రీడలను ఎంపిక చేసుకుని దానిలో నైపుణ్యాన్ని పొందాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలకు క్రీడల్లో శిక్షణ ఇప్పించి రాణించే ప్రోత్సాహం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ ,సతీష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు చొప్పదండి విద్యార్థుల ఎంపిక

చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):
రాష్ట్రస్థాయి నెట్ బాల్, సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు చొప్పదండి జడ్పీహెచ్ఎస్



విద్యార్థులు ఎంపికైనట్లు పిడి కొమురోజు కృష్ణ తెలిపారు.
ఈనెల 23వ తేదీ నుండి వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థులు బి అరవింద్, కే యశ్వంత్, బి వైష్ణవి, కె .అంజలి ఎంపికయ్యారు. అలాగే రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23నుండి మెదక్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే కరీంనగర్ జిల్లా జట్టుకు జి రామ్ చరన్,జి. కుశాల్ సాయి ఎంపికైనారని పేర్కొన్నారు. వీరు కరీంనగర్ జిల్లాస్థాయి నెట్ బాల్ ,సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

## మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుందాం

### పి సుగుణాకర్ రావు, అధ్యక్షులు కార్తీక దీపోత్సవ సమితి, బిజెపి సీనియర్ నాయకులు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజాజ్యోతి)
ప్రపంచంలో మన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దీని విశిష్టతను చాటి



చెప్పుతూ భావితరాలకు అందజేయవలసిన బాధ్యత మనందరి బాధ్యత అని. శుక్రవారం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు. అలాగే మన సాంప్రదాయాలలో కార్తీక మాసానికి చాలా విశిష్టత మైనదని శివకేశవులు ఇరువురిని ఆరాధించే ఈ మాసం ప్రత్యేకత అని అన్నారు. కార్తీక మాసంలో దీపారాధన, దీపోత్సవం ద్వారా చీకటిని తొలగించి వెలుగుని నింపినట్లు సమాజంలోని చెడును తొలగించి మంచిని ప్రోత్సహించుటయే దీపోత్సవ లక్షమని తెలిపారు. ప్రతి పండుగ, ఆచారం మానవాళి హితం కొరకు మన పూర్వీకులు ప్రారంభించారని, అలాంటి వారసత్వాన్ని మన భావితరాల వారికి అందజేయాలని తెలిపారు.
కరీంనగర్ నగరంలోని గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక భావనతో మన సాంస్కృతిక సాంప్రదాయ వైభవాన్ని తెలియపరిచే ఉద్దేశంతో కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని. ఈ సంవత్సరం కూడా తేదీ 26-11-2024 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల నుండి కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో గల టీటీడీ కళ్యాణ మండపంలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, పుర ప్రముఖులు, ఆధ్యాత్మికచింతకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక సభ్యులు గంప జగన్, దుర్గం మారుతి, హరికుమార్ గౌడ్, బేతి మహేందర్ రెడ్డి, తాడూరి బ్రహ్మం, జెడి భగవాన్, పసుల మహిపాల్, కామారపు నరహరి, పిట్ల స్వామి, తోట రాజేందర్, మొలగూరి కిషోర్, నడిగొట్టు కుమార్, పరశురాములు, కాచం రాజేశ్వర్, భాగ్య, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టం కావాలి

### ఐ.ఏ.ఎల్ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22, (ప్రజాజ్యోతి)
భారత న్యాయవాదుల సంఘం ఐ ఏ ల్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈనెల 30,డిసెంబర్ 1 న హన్మకొండ లో జరిగే మహాసభల వాల్ పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ జిల్లా



కోర్టు లో ఐ.ఏ.ఎల్ రాష్ట్ర నాయకులు,సీనియర్ అడ్వకేట్ మర్రి వెంకటస్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ రోజు రోజుకీ న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందనీ,తక్షణమే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం చేయాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల 5000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డులను 10 లక్షలకు పెంచాలని,హౌసింగ్ సొసైటీ కింద ప్రతి న్యాయవాదికి ఇంటి స్థలం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంకటస్వామి డిమాండ్ చేశారు.ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ లాయర్స్ ఐ . ఏ .ఎల్. రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈ నెల 30, డిసెంబర్ 1 న హనుమకొండ జిల్లాలో జరగనున్నాయని, మహాసభలలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని మహాసభల జయప్రదానికై కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు హాజరై జయప్రదం చేయాలని వెంకటస్వామి న్యాయవాదులను కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ,మురహరి రావు,బాలకృష్ణ రావు,లక్ష్మణ్ రావు,వేణుగోపాల్, న్యాయవాదులు వివేకానంద,శంకరయ్య, రేణుక,మహేందర్,ఆంజనేయులు,రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్

సుల్తానాబాద్ నవంబర్ 22(ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ మార్కెట్ ఏరియాలో బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు . భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆదేశాలతో పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్ అసెంబ్లీ సభ్యత్వ ప్రముక్ పోల్సాని సంపత్ రావు పిలుపు మేరకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వం నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ నాయకులు ఎస్ఎస్సి వనజా, మటూరి లత, భాగ్యలక్ష్మి, బిజెపి నాయకులు ఎనగందుల సతీష్, చిట్టవేని సదయ్య, బూసారపు సంపత్, బుర్ర సతీష్ గౌడ్, కొల్లూరి సంతోష్, మెంద శంకరయ్య , దేశెట్టి సాయి, సలిగంటి కొమురయ్య, శేకర్ మాస్టర్, పోచంపల్లి ఈశ్వర్ తో పాటు ముఖ్య అతిథులుగా



బిజెపి సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వర రావు, ఎలిగెడు మండల అధ్యక్షులు కొదాటి రమణ రావు, పట్టణ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో మైన్ క్లోజర్ పోర్టల్ వినియోగంపై శిక్షణ

గోదావరిఖని , నవంబర్ 22(ప్రజాజ్యోతి)
సింగరేణి లో మైన్ క్లోజర్ పోర్టల్ వినియోగంపై శిక్షణ



కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం ఆర్జీ1 జియం కార్యాలయం లో జరిగిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి రామగుండం ఏరియా1,2,3భూపాలపల్లి ఏరియాల మైన్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్లు,ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్స్,ఏరియాల మైన్ సర్వేయర్ లు హాజరయ్యారు.యస్ఓటు జియ గోపాల్ సింగ్ హాజరై ఈ శిక్షణను ప్రారంభించారు.మైన్ క్లోజర్ పోర్టల్ వినియోగంపై శిక్షణ నిమిత్తం వచ్చిన అధికారులు సక్రమంగా అవగాహన పెంచుకొని వినియోగించుకోవాలని కోరారు.కొత్తగూడెం కార్పోరేట్ ఎన్విరాన్మెంట్ డిపార్ట్ మెంట్ అడిషినల్ మేనేజర్ వి.తిరుపతి,కార్పోరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ అడిషినల్ మేనేజర్ యం.రవీంద్రనాథ్ హాజరై పవర్ పాయింట్ ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్1,2,3,భూపాలపల్లి ఏరియాల ఎన్విరాన్మెంట్ ఆఫీసర్స్ ఏరియాల మైన్ సర్వేయర్ ఆర్జీ1 నుండి అంజనేయప్రసాద్,సర్వే అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

## కలీంనగర్లో సియేట్ ట్రక్ సర్వీస్ హబ్ ప్రారంభం

కరీంనగర్ బ్యూరో,నవంబర్ 22, (ప్రజాజ్యోతి)
కరీంనగర్లోని కోతిరాంపూర్ బైపాస్ రోడ్డులో నూతనంగా సియేట్ ట్రక్ సర్వీస్ హబ్ ను ప్రారంభించారు. సియేట్ కంపెనీతో అసోసియేట్ అయిన స్కైవే పేరుతో ఓ ఫ్రాంచైస్ ని ప్రతినిధులతో కలసి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా సియేట్ కంపెనీ జోనల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, జోనల్ నర్వీస్ మేనేజర్ నుజిత్ కుమార్లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సియేట్ కంపెనీ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తోందన్నారు. సియేట్ ట్రక్ సర్వీస్ హబ్ను కరీంనగర్లో నూతనంగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫ్రాంచైస్ ప్రతినిధి సిహెచ్. శ్రీధర్రావు మాట్లాడుతూ సియేట్ ట్రక్ సర్వీస్ హబ్లో భాగంగా కార్ సెగ్మెంట్లో ఏ బ్రాండ్ కారుకైనా పంచర్ నుంచి అన్ని రకాల సర్వీసులు అందించడం జరుగుతుందన్నారు. నిష్ణాతులైన సిబ్బందిచే సర్వీసు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ తెలంగాణ అమోల్ వరగంతివార్, రీజనల్



సర్వీస్ మేనేజర్ తెలంగాణ శ్రీధర్ కొండ, సేల్స్ అసోసియేట్ చెన్నకేశవ కనిగిరి, ఫ్రాంచైసీ ప్రతినిధులు సిహెచ్. శ్రీధర్రావు, వి.నర్సింగరావు, బి.రాంమోహన్, జి. కళ్యాణ్ రెడ్డి, ఎ.అరవింద్ తదితరులున్నారు.

## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

కోరుట్ల నవంబర్ 22 ప్రజాజ్యోతి
ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా డిసెంబర్ 1 తేదిన మాల మహానాడు ఆధ్వర్యంలో మాలలు సింహ గర్జన ను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ రూపొందించిన పోస్టర్ ను కోరుట్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు కోరుట్ల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ లో జరిగే సింహ గర్జన కు మండలంలోని అన్ని గ్రామాలనుండి మాలలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వేల్ఫేర్ జిల్లా నాయకులు కాయితి శంకర్,మెట్టు దాస్, మాలమహానాడు జిల్లా నాయకులు ఉయ్యాల శోభన్ ,బత్తులనరేష్,సిరికొండ రాములు,వేల్పుల ప్రమోద్,కొండ్ర గంగాధర్,దామెర రాజయ్య , పాసుల సాయికుమార్,కొండ రుషికేశ్,తదితరులు పాల్గొన్నారు



## వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన

చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "శుక్రవారం సభ" కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై వివరించారు. పోషకాహార ప్రాముఖ్యత, పోషకాహార లోపం ఉ




న్న పిల్లల గురించి, ఆరోగ్య మహిళా ప్రోగ్రాం గురించి తెలిపారు. మొబైల్ వాడకం, ప్రీస్కూల్ విద్య, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్, వృద్ధుల హెల్ప్ లైన్ గురించి పేర్కొన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ కస్తూరి, సూపర్వైజర్లు శశి కుమారి, రమాదేవి, మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ శైలజ, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు రమ లక్ష్మీ నరసమ్మ రామలక్ష్మి ,ఆశ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## క్విజ్ లో రేవెల్లి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):
భారత జల్ శక్తి మంత్రిత్వ శాఖ, పారిశుధ్య శాఖ ఆన్లైన్ వేదికగా దేశవ్యాప్తంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో రేవెల్లె పాఠశాల విద్యార్థులు ప్రతిభ



కనబరిచారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీన్ ఫేస్ - 2 క్విజ్ పోటీలలో పాల్గొన్న సాహిత్య,వైష్ణవి,వైశాలి, చరణ్ తేజ్ లకు మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ డిజిటల్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ని అందించారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత స్థితి కొనసాగిస్తూ,గ్రామీణ ప్రాంతాల్లో ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ ద్వారా పరిశుభ్రతను మెరుగుపరచడం లక్ష్యంగా స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ ఫేస్ -2 కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రజానీకం, విద్యార్థుల్లో అవగాహన కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఆరు లక్షల గ్రామాల్లో సంపూర్ణ స్వచ్ఛతను సాధించి,ఓపెన్ డిఫెషన్ ఫ్రీ ప్లస్ గా గ్రామాలను మార్చడమే ధ్యేయంగా క్విజ్ పోటీలను నిర్వహించారన్నారు. విద్యార్థులను క్విజ్ లో పాల్గొనేలా గైడ్ చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ముల్కల కుమార్ ను ఎంఈఓ,హెచ్ఎం ఆనందం ప్రత్యేకంగా అభినందించారు. సర్టిఫికెట్స్ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మాలల సింహగర్జన సభ కరపత్రిక ఆవిష్కరణ.

చొప్పదండి, నవంబర్ 22(ప్రజా జ్యోతి): చొప్పదండి మండల కేంద్రంలో శుక్రవారం మాలల సింహగర్జన సభ కరపత్రికలను మాల మహానాడు నాయకులు



ఆవిష్కరించారు. డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న మాలల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి మోహన్, ఆయా గ్రామాల బాధ్యులు పాల్గొన్నారు.

## చలి తట్టుకోలేక వృద్ధుడి మృతి

కొడిమ్యాల,నవంబర్ 22,(ప్రజాజ్యోతి):
తెలంగాణలో చలితీవ్రత రోజురోజుకు పెరిగిపోతుంది.ఈ చలితీవ్రత తట్టుకోలేక వృద్ధుడు కన్నుమూశాడు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాయంబోనం(75)అనారోగ్యంతో బాధపడుతుండగా చలి తీవ్రత ఎక్కువ కావడంతో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.



## కొత్త ఓటర్ నమోదు సవరణలకు ప్రత్యేక క్యాంపు

### ఇల్లందకుంట తహశీల్దార్ రాణి

ఇల్లందకుంట, నవంబర్22,ప్రజాజ్యోతి :
ఇల్లందకుంట మండలంలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు కొత్త ఓటర్ గా నమోదు చేసుకొనుటకు, ఓటర్ జాబితాలో ఏమైనా చేర్పులు మార్పులకు,పేర్ల తొలగింపులు సవరణకై ప్రత్యేక క్యాంపును రెండు రోజులు ఏర్పాటు చేసినట్లు ఇల్లందకుంట తహశీల్దార్ రాణి తెలిపారు..ఈ సందర్భంగా తహశీల్దార్ రాణి మాట్లాడుతూ 1జనవరి2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్లుగా నమోదు చేయుటకు,ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలకై ఎన్నికల సంఘం వారి ఫారం 6, 7, 8, క్లెయిమ్ లు దరఖాస్తు చేయుటకు నేడు రేపు 23,24నవంబర్2024 రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహిస్తున్నామని తెలిపారు.. సంబంధిత బి ఎల్ ఓ పోలింగ్ కేంద్రాలలో ఉదయం10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు



## సూర్యాపేటలో జరిగే సభను జయప్రదం చేయండి



ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి: టియంఆర్పిఎస్ నవంబర్ 26న సూర్యపేటలో జరిగే ఎస్సి వర్గీకరణ విజయోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని టియంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుతో ధర్మం గెలిచిన, ఎస్సి వర్గీకరణ సుధీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ విజయోత్సవకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో మాదిగ, మాదిగ ఉపకులాల కార్యకర్తలు, నేతలు, పెద్దలు పాల్గొనాలని కోరారు.

## ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం

ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి: తెలుగుదేశం పార్టీ బలోపేతంలో భాగంగా 2024-26 సంవత్సరానికి మున్సిపల్ పరిధిలోని వార్డులలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కొనసాగుతుందని



మహబూబాబాద్ పార్లమెంట్ ఆడహాక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ పేర్కొన్నారు. శుక్రవారం పలు వార్డులలో సభ్యత్వాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ గతంలో ఉన్న సభ్యత్వాలను రెన్యూవల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో నూతన సభ్యత్యాలను పెంచడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు అందరు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కోసం ప్రతి ఒకరు కష్టపడి పని చేయాలని, రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని, మరల పూర్వ వైభవం దిశగా దూసుకోపోతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నా వారికి రూ. 5లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. రేపటి నుండి ప్రతి గ్రామంలో సభ్యత్వం కార్యక్రమం జరుగుతుందని అందరు సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాందావత్ రమేష్ బాబు, మాటేలా రత్నాకర్, ప్రజలు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ

భద్రాచలం టౌన్, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి ) భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో స్వామివారికి శుక్రవారం





స్వర్ణ కవచాలంకరణ స్వరూపుఁడిగా దర్శనం ఇచ్చారు . ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, అభిషేకం, నిత్య బలిహరణం, తదితర నిత్య పూజా కార్యక్రమాలు యథావిధిగా జరిపారు. అనంతరం మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం రోజు కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం బ్రహ్మశ్రీ సన్యాసి శర్మ గారిచే కార్తీక పురాణం ప్రవచనం తదుపరి లలితా సహస్రనామ పారాయణం, భద్రాచల వాస్తవ్యులు శ్రీమతి అల్లం రమాదేవి చే భక్తి సంగీత కార్యక్రమం తదనంతరం అభినవ కూచిపూడి నాట్య నిలయం వారిచే నృత్య ప్రదర్శన నిర్వహించారు.

## మాజీ మంత్రులను కలిసిన దిండిగల

ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి: ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్





రావు, గంగుల కమలాకర్ లను శుక్రవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇంట్లో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూల బొకేలను అందజేశారు. జిల్లాలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలు, జిల్లాలో పలు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో సమిష్టిగా పని చేసి ప్రతిపక్ష పార్టీగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సూచించినట్లు దిండిగల తెలిపారు.

# టూరిజం హబ్ గా బెండలపాడు గుర్తింపు పొందాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్

## వెదురు ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాలి

చంద్రుగొండ, నవంబర్ 22( ప్రజా జ్యోతి): మనం తయారు చేసే వెదురు ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాలని అందించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు తెలిపారు. బెండలపాడు బాంబు క్లస్టర్ లో వెదురు ఉత్పత్తుల తయారీకి మిషనరీ తో సందర్శించేలా వివిధ రకాల ఉత్పత్తులను మన్నికతో తయారు చేసే విధంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పౌల్ట్రీ షర్ట్స్ వెదురుతో తయారు చేయాలని అప్పుడే టూరిజం హబ్ గా మారి మన వస్తువులు ప్రదర్శించి వాటిని





అందుకు అనుకూలంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. శుక్రవారం చంద్రుగొండ మండలం బెండలపాడు బ్యాంబు క్లస్టర్ను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి ఎన్విరాన్మెంట్ సీఈవో జై శ్రీ వెదురు ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందటానికి తగు మిషనరీ తోపాటు తయారీదారులు నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు తోడ్పాటు పాటు మూడు బిల్డింగ్స్ మ్యాచింగ్ గ్రాంటు కు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి రా మెటీరియల్ కు ఆప్షన్ లేకుండా ఇచ్చే విధంగా రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడుతానన్నారు. వెదురు ఉత్పత్తులతో స్టాల్స్ పెట్టాలని ప్రధానంగా దేవాలయాల వద్ద ఏర్పాటు చేయడం ద్వారా బెండలపాడుకు గుర్తింపు లభిస్తుందన్నారు. భద్రాచలం టెంపుల్ కి వెళ్లిన వారు బెండలపాడు లోని బాంబు క్లస్టర్ను మత్స్యకారులకు అవసరమయ్యే పడవలు సైతం 20వేల రూపాయలకే ఇవ్వటం ద్వారా మన దగ్గర నుంచి మార్కెటింగ్ చేయవచ్చని తెలిపారు. వాటితోపాటు వ్యవసాయ పరికరాల తయారీ ఇంటీరియర్ డిజైనింగ్ ఫుడ్ కోర్టు ఏర్పాటుకు మహిళా సమాఖ్యలు కొత్త ఆలోచనలతో వస్తువులు తయారు చేసి గుర్తింపు పొందాలన్నారు. కొత్తగూడెం కలెక్టరేట్ ని బాంబు ప్రొడక్ట్స్ తో ఆకర్షణీయంగా మరలచటానికి ప్రోత్సాహం ఇస్తానని మార్కెటింగ్ చేయవచ్చన్నారు. దీనికి సంబంధించి ఐదు రోజుల్లో ప్రపోజల్సు పంపాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్యాంబు అకాడమీ హైదరాబాద్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీధర్, ప్రెసిడెంట్ శ్రావణ్, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ ,దారం గోవిందరెడ్డి, భోజ్యానాయక్, బొర్రా సురేష్ ,ఉప్పతల ఏడుకొండలు ,వీసం రాములు, సైదులు ,మల్లం కృష్ణయ్య ,రాజేష్ ,బోడా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి. రైతు కార్మిక సంఘాల పిలుపు

జూలూరుపాడు, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ఈ నేల నవంబర్ 26వ తారీఖున కలెక్టరేట్ ముందు జరిగే



ధర్నాను జయప్రదం చేయాలంటూ అఖిల భారత రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు శుక్రవారం స్థానిక ఎల్లంకి గార్డెన్లో పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా నాయకులు పత్రిక ప్రకటన విడుదల చేశారు కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అధికారంలోకి తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 26వ తారీఖున కలెక్టరేట్ ధర్నాకు పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు కేంద్ర పాలకులు కార్పొరేట్ కు ఊడిగం చేస్తూ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనే కష్టాలకు గురి అవుతున్నారని రైతులు పండిస్తున్న పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు,వరికి మద్దతు ధర అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఆరు గ్యారెంటీలను అమలుపరిచి తీరాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ధర్మ,యాసా.నరేష్,ఏధుల పురం గోపాలరావు, జగదీష్,కనకరత్నం,షేక్ చాంద్ పాషా,ఎల్లంకి మధు,వల్లమళ్ల సామేలు, కల్తీ నరిసింహా రావు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లాలో 75.15 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివరాలు సేకరించిన ఎన్యుమరేటర్

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లాలో నవంబర్ 21 నాటికి 75.15 శాతం సమగ్ర





ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సర్వే ఎన్యుమరేటర్ లు ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 5 లక్షల 67 వేల 338 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 21 నాటికి 4129 ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలో మొత్తం 4 లక్షల 26 వేల 333 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 54.96 శాతం, పాలేరులో 80.93 శాతం, మధిరలో 80.66 శాతం, వైరా లో 88.54 శాతం, సత్తుపల్లిలో 88.54 శాతం, జిల్లా వ్యాప్తంగా 75.15 శాతం సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని, డేటా ఎక్కడా లీక్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని ఆరాధించడమే వనభోజనాల ఉద్దేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఈనెల 24వ తారీఖు ఆదివారం, యాదవ కురుమ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమం చెరుకూరి మామిడి తోట ఖమ్మంలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య కురుమ, జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అఖిలభారత యాదవ్ మహాసభ నాయకులు పాల్గొంటారని, కావున ఈ కార్యక్రమం లో ప్రతి కురుమ యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ముదిగొండ మండలంలో, తిరుమలాయపాలెం మండలంలో ప్రచార జాత నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ



పట్టణాలలో గ్రామాలలో నివసించే ప్రతి వ్యక్తి ఆధునిక నాగరికతకు అలవాటు పడి ప్రకృతిని ఆస్వాదించడం కరువైంది. అలాంటి ప్రకృతిని ఆరాధించడమే ఈ వనభోజనాల ప్రధాన ఉద్దేశమని, తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరూ సహపంక్తి భోజనాలు చేసి, ఒకరి క్షేమ సమాచారాలు మరొకరు అడిగి తెలుసుకుని బంధుత్వాన్ని పెంచుకొనడం జరుగుతుందని, గతంలో వనభోజనాల సందర్భంగా జరిపే యజ్ఞ య ా గా ద ు ల ు హోమాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పచ్చగా ఉండేవని, ఆ సాంప్రదాయాన్ని మన యాదవు లే ప్రారంభించడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల సతీషు వాక దాని కోటేశ్వరరావు, తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు కాసు మల్లేష్,దుప్పటి రవి కురుమ,వాకధాని కన్నయ్య,కొట్టే శ్రీనివాసరావు పోతురాజు పురుషోత్తం, బట్టు బసవయ్య చిలకల రామకృష్ణ ధనియాకుల సాయి, మేగడ శ్రీనివాసరావు తండ్రి పేరు కోటయ్య మీగడ నాగరాజు వట్టి నాగేశ్వరరావు,రాగం కోటేశ్వరరావు, కనక బండి శ్రీనివాసరావు, పుచ్చకాయల రామకృష్ణ పుచ్చకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

టేకులపల్లి, నవంబర్ 22, ప్రజాజ్యోతి : టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయము నందు జరిగిన సమావేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుంచి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్ల తో వ్యవసాయ పరిశోధనాల కుదుర్చుకుందన్నారు అని ఆరోపించారు.ప్రభుత్వ రంగ



సంస్థలను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదు వారు వాపోయారు.మన దేశంలో సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగా కార్మికులు లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని ఆరోపించారు . కార్మికుల క్షేమం కోసం నాలుగు లేబర్ లను రద్దు చేయాలని వారు కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుకు పెంచాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మికులా కోడ్ లా వలన కనీస వేతనం, ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత, 8 గంటల పని దినం హక్కులు వంటి హామీలు రద్దు చేయాలన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. సమస్యల సాధనకు ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ఊక్లా నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ నాయక్, మాస్ లైన్ ప్రజా పాంద మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుదుల వీరన్న, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు,గుగులోత్ రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## టి.డి.పి కూటమిగా ఏర్పడి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ

ప్రజా జ్యోతి మధిర స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తుంది:టి.డి.పి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా వాసిరెడ్డి.రామనాధం మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో 21/11/2024న టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టటం జరిగింది . ఈ సందర్భంగా డా వాసిరెడ్డి.రామనాధం పార్టీ రాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు,పట్టణ కన్వీనర్ మల్లాది.హనుమంతరావు తదితరులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టి.డి.పి తన మిత్రపక్ష పార్టీలతో కూటమిగా ఏర్పడి పోటీ చేస్తుందని,ఇందుకు అనుగుణంగా తెలంగాణలో రాజకీయ సమీకరణలు మారబోతున్నాయని అన్నారు,ప్రస్తుతం కొనసాగుతున్న టి.డి.పి సభ్యత్వ నమ్మెదు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యటం ద్వారా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని కోరారు,సభ్యత్వ నమ్మెదు తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణానికి తుదిరూపునిచ్చి ప్రతిపక్ష పార్టీగా సమర్ధవంతమైన కార్యాచరణ రూపొందించుకొని టి.డి.పి నిర్ణయాత్మక పాత్ర పోషించే దిశగా ప్రజా సమస్యల పై పోరాడుతుందని నాయకులు స్పష్టతనిచ్చారు.ఈ కార్యక్రమంలోఇల్లెందులపాడు టీడీపీ సీనియర్ నాయకులు చావ శివాజీ ,వాసిరెడ్డి నాగేశ్వరరావు, కోట గోపి, మన్నేపల్లి ప్రవీణ్, గద్దల్ల కృష్ణ, చావ అనిల్, రేగళ్ళ పుల్లయ్య, పంతంగి కృష్ణ, పార్సేపు వెంకటేశ్వర్లు, బి రాయప్ప అల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

రేగోడ్: ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడం లక్ష్యంగా దాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయికోడ్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును మనూరు మండలం బోరంచ గ్రామంలో నిర్వహించారు. ఈ అవగాహన



కార్యక్రమంలో భాగంగా 18 ఏళ్ళ వయసు నుండి 70 ఏళ్ల వయసు మధ్యలో ఉన్న వాళ్ళు ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ భూమయ్య అన్నారు. శుక్రవారం ఉదయం మనూరు మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 436 రూపాయలు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, 20 రూపాయలతో ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన ప్రతి ఏటా బ్యాంకులో రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. భీమా పేదల ఇంటికి ధీమా అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పాల్, అసోసియేట్ విఠల్, ఏపీజీబీ బ్యాంక్ మిత్ర సైదామ్మద్, ఎస్బిఐ బ్యాంకు మిత్రలు, పూర్ణ చందర్, మహమ్మద్ సమీ యువకులు ప్రవీణ్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పూజలు

జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )
విశేష కార్తీక మాసాన్ని పురస్క రించుకొని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ నందు మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు దర్శించి ద్వాదశ



జ్యోతిర్లింగాలకు పంచామృత విశేష పూజలు నిర్వ హించారు. ఆలయ ముఖ ద్వారం నుండి ఆశ్రమ వేద పాఠశాల విద్యార్థులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అదే విధంగా ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ మరియు మహంత్ డాక్టర్ సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ శాలువా కప్పి ఆశీర్వదించడం జరిగింది. అదే విధంగా జహీరాబాద్ పట్టణంలో దత్తగిరి ఆశ్రమం సహస్ర నాగదేవత ఆలయంలో ఆశ్లేష నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి నరేన్ దేశ్పాండే మొగుడంపల్లి శ్రీనివాస్ గౌడ్ గారు సుధీర్ బండారి ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్త విశ్వనాథ్ స్వామి బంటు విశ్వనాథ్ కర్కం నాగేందర్ వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ కు ఘన సన్మానం!

– శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు!!

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 22:
శివ్వంపేట మండల కాంగ్రెస్ నాయకులు ఈసారపు శ్రీనివాస్ గౌడ్, కాముని నాగేష్ మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డిని



శుక్రవారం నాడు గండి మైసమ్మ లోని దేవాలయంలో కలిసి ఘనంగా శాల్వతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఈసారపు శివశంకర్ గౌడ్,కంచన్పల్లి నవీన్ కుమార్ గౌడ్,కొత్తపల్లి పవన్ కుమార్ గౌడ్,కురిచేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మార్కెట్ యార్డ్ సందర్శన

చొప్పదండి ,నవంబర్ 22 ( ప్రజా జ్యోతి): చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డును



సివిల్ సప్లై అధికారి ఉష, ఎస్ఐ అనూష శుక్రవారం సందర్శించారు. కొనుగోలు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## పురుగుల మందు తాగి పత్తి రైతు ఆత్మహత్య

కుమ్రంభీం ఆసిఫాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పత్తి పంట దిగుబడి రాక.. ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జైనూర్ ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామానికి చెందిన రైతు దక్రే రాందాస్ తనకున్న రెండు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. పత్తి పంట సరిగ్గా పండక పోవడంతో మనస్తాపం చెంది గురువారం సాయంత్రం గ్రామ శివారులోని రోడ్డు పక్కన పురుగు మందు తాగి స్పృహ కోల్పోయి పడి ఉండడంతో అతని భార్య శకుంతలతో పాటు ఆమె మరిది దేవిదాస్ మరియు అల్లుడు కలసి రాందాస్ ను వెంటనే ఉట్నూరు హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో శుక్రవారం మృతుడి భార్య శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## పేదింటి ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఒక వరం లాంటిది

### కోటి 68 లక్షల చెక్కులు పంపిణి .. మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తా

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ చిన్న శంకరం పేట్ (ప్రజాజ్యోతి ), 22 నవంబర్-24 :
కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు . శుక్రవారం శంకరంపేట ఆర్ మండల పరిషత్ కార్యాలయంలో



కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా శంకరంపేట ఆర్ మండలంలో కోటి 60 లక్షల రూపాయల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి సంబంధించి చెక్కులు పంపిణీ చేశామన్నారు , అలాగే సీఎంఆర్ఎఫ్ 6 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసే ప్రభుత్వం అని చెప్పారు . జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో ఈరోజు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి బాడీ త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, రాజిరెడ్డి ,గంగా నరేందర్, రమేష్ గౌడ్ ,జీవన్, బిక్షపతి, రాజశేఖర్ ,శ్రీనివాస్ ,పిఎసిఎస్ చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణంలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

మెదక్ (ప్రజాజ్యోతి ) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర సర్వేను శుక్రవారం నాడు మెదక్ పట్టణంలో సిద్దార్థ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో



రమాదేవి మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుడు లేకుండా ఆన్లైన్ ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలని అన్నారు.
డేటా ఎంట్రీ నమోదులు తప్పులు జరుగుతే సహించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడి తీరుతాం

**చర్లలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి**

**తాలుపేరు ప్రాజెక్టు అదనపు గేట్ల నిర్మాణం పూర్తి చేయాలి**

**పట్టాలిచ్చిన పోడు భూములకు విద్యుత్తు, వ్యవసాయ బోరులు మంజూరు చేయాలి**

**కోరెగడ్డ భూ నిర్వాసితులకు ప్రభుత్వం తగు న్యాయం చేయాలి**

**సిపిఎం మండల 9వ మహాసభ లో వక్తల డిమాండ్**

చర్ల నవంబర్ 22. ( ప్రజా జ్యోతి )
పేద ప్రజల కోసం, ప్రజా సమస్యలపై పోరాటానికి సిపిఎం ఎప్పుడూ ముందుండి ప్రజలను ఎప్పటికప్పుడు సమాయత్తం చేస్తామని ప్రజలకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. సిపిఎం చర్ల మండల తొమ్మిదవ మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో అమరజీవి సీతారాం ఏచూరి నగర్ కుంజా చిన్నక్క ప్రాంగణంలో జరిగిన ఈ మహాసభ పార్టీ మండల కమిటీ సభ్యులు కారం నరేష్ పి సమ్మక్క, అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి అన్నవరపు కనకయ్య పలు ప్రజా సమస్యలపై మాట్లాడుతూ



సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులు అవుతున్న నిరుపేద రైతులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా వేలాది మంది పేద కుటుంబాలను సీతమ్మసాగర్ లో ముంచటం అన్యాయమని వారు కోల్పోతున్న లంక భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తాలిపేరు ప్రాజెక్టు అదనపు గేట్ల నిర్మాణం మూలన పడిపోయిందని దానికోసం నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని, ప్రాజెక్టును ఆధునికరించాలని, చర్ల మండలానికి సాగునీటి వనరులు కల్పించే వద్దిపేట చెక్ డాం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూగోదావరిముంపు గ్రామాల ప్రజలకు మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరాటాల ఫలితంగానే మూడు గ్రామాలకు సంబంధించిన గోదావరి ముంపు బాధితులకు ఇళ్ల స్థలాలు వచ్చాయని, మండల అభివృద్ధి కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాలను బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12,500 కూలి బందు పథకాన్ని మహిళలకు ప్రకటించిన 2500 ఆర్థిక సహాయం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు పొందిన పోడు సాగుదారులకు త్రీఫేస్ విద్యుత్ సదుపాయాన్ని, కల్పించి వ్యవసాయ బోర్లను మంజూరు చేయాలని మండలంలో వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం



నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చర్ల మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మహాసభ సందర్భంగా సిపిఎం కార్యాలయం నుండి శ్రీనివాస కళ్యాణ మండపం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. . మూడు సంవత్సరాల కాలంలో చనిపోయిన పార్టీ నాయకులు కార్యకర్తలకు, అభ్యుదయ వాదులకు మహాసభ సంతాపాన్ని ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటించింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మాచారి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం స్వామి మండల కార్యదర్శి మచ్చా రామారావు ,మండల కమిటీ సభ్యులు తాటి నాగమణి రాధాకుమారి, దొడ్డి హరినాధ వర్మ, పామర్ బాలాజీ ,బందెల చంటి పార్టీ నాయకులు నవీన్ వరలక్ష్మి ,షారోని, నాగేశ్వరరావు ,కాంతయ్య రాంబాబు, శ్యామల చంద్రం. నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

**అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది**

**గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి**

**తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి**

**మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు**

**రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు**

**మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ**

**ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్**

**మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఖమ్మం మార్కెట్ యార్డులో వెళ్ళినప్పుడు రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. మళ్లీ కేసీఆర్ సార్ ప్రభుత్వమే రావాలి అని ఖమ్మం రైతులు చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏం మార్పు వచ్చింది? రైతుబంధు, బతుకమ్మ చీరలు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, దళిత బంధు, గొర్రె పిల్లల పంపిణీ, బీసీ బంధు.. ఇలా అన్నీ బంద్ అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి హామీ మహిళలకు రూ. 2500 ఇస్తామని గ్యారెంటీ ఇచ్చారు. భట్టి విక్రమార్క ఇంటింటికి బాండ్ పేపర్ మీద రాసి హామీ ఇచ్చాడు. ఒక్కొక్క మహిళకు రూ. 27500 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది ఈ 11 నెలల్లో. మహిళల ఓట్లు దండుకొని మోసం చేశారు. కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అని మోసం చేశారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వకుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలంగాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని దేవుని మీద ఒట్టు పెట్టి మోసం చేసిండు రేవంత్ రెడ్డి. ఏ ముఖ్యమంత్రి అయినా దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పుతారా? పాలకులు పాపం చేస్తే ప్రజలకు నష్టం



జరుగుతుందని అయ్యగారు చెప్తే నేను దేవాలయాలకు వెళ్ళాను. రేవంత్ రెడ్డి పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తానని ఒట్టు పెట్టి మోసం చేశాడని పాపపరిహారం చేశాను. అయితే తిట్లు లేదంటే దేవుని మీద ఒట్లు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒక రైతుకైనా సన్నరకం వడ్లకు బోనస్ వచ్చిందా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అడిగారు. సకాలంలో మిల్లులు అనుసంధానం చేయకపోవడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తెలిపారు. శంకర్, రమాదేవి అనే రైతులు 8 ఎకరాల్లో పత్తి పండిస్తే, కనీసం 5 క్వింటాళ్ల పంట కూడా రాలేదని, వచ్చిన దానికి కూడా మద్దతు ధర ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2021లో రూ.11,000కు పత్తి కొనుగోలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతులను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. రూ.15,000 రైతు భరోసాను ఇవ్వమని మోసం చేశారు. రూ.15,000 కౌలు రైతులకు ఇస్తామని మోసం చేశారు. రూ.12,000 రైతు కూలీలకు ఇస్తామని మోసం చేశారు. రూ.500 బోనస్ ఇస్తామని కూడా మోసం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకరిపై ఒకరు పైచేయి కోసం పాకులాడడమే తప్ప, ప్రజా సమస్యల కోసం పనిచేయడం లేదు. 4 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరగం వడ్లు ఖమ్మం జిల్లాలో పండితే, ఇప్పటివరకు 19 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని హరీశ్‌రావు తెలిపారు.ముఖ్యమంత్రి మద్యం అమ్మకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు, కానీ పత్తి వరి కొనుగోళ్లపై సమీక్ష చేయడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకపోతే, ఎవరికి మెమోలు జారీ చేయడం లేదు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా చేయాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారేమో. ఈరోజు పత్తి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

## బాక్సింగ్ లో జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రదర్శన

నిర్మల్ టౌన్ నవంబర్,22(ప్రజాజ్యోతి)
క్రీడా పాఠశాల (ఎస్జిఎఫ్) బాక్సింగ్ జోనల్ గురువారం



మంచిరాల్లోని తెలంగాణ మోడల్ స్కూల్లో అండర్ 14 ,17,19 పోటీలు నిర్వహించారు. 23 మంది క్రీడాకారులు తమ అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించి 9 బంగారు పథకాలు ఏడు వెండి పథకాలు సాధించారు.బాలికలలో అండర్ 17 కు ఏ.నికిత ( 44-46) బరువులు, ఎస్ వనజ (57-60), బి శ్రావణి (63-66), పి అభినయ (50-52), ఎన్ అక్షయ (54-57), ఆడేళ్ల (60-63), సిహెచ్ నక్షత్ర, (75-80), పి అభినయ (50-52), అండర్ 19 లో ఎం రమ్య శ్రీ (45-48), బి స్నేహ బంగారు పథకాలు,
ఆర్ అనన్య బరువు లు -43, సిహెచ్ అశ్విత 46-48,ఎం రిత్విత 52-54, జి రాఘని,ఏ కీర్తన,బాలులలో ఎన్ కౌశల్ రెడ్డి, ఎస్ శౌర్యన్ రెడ్డి సిల్వర్ పథకాలు సాధించారని జిల్లా బాక్సింగ్ సెక్రటరీ చంద్ర స్వామి తెలిపారు.వీరిని నిర్మల్ జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్ తదితరులు అభినందించారు

## ప్రాణాలు పోయినా భూములివ్వం..

### కందుకూరు, కొడంగల్‌లో తిరగబడ్డ రైతులు

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నికంకుశంగా వ్యవహరిస్తున్నది. భూసేకరణ పేరుతో నిర్బంధకాండ కొనసాగిస్తున్నది. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా రైతుల భూములను లాక్కుంటు న్నది. ఫార్మా సిటీ పేరిట లగచర్ల రైతులు తిరగబడిన ఘటన మరువకముందే తాజాగా రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, కొంగరకలాన్‌లో మరోసారి రైతులు తిరగబడ్డారు. ప్రాణం పోయినా ఫ్యూచర్ సిటీకి మా భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. భూములు ఇచ్చే ప్రసక్తే లేదంటూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. భారీ ఎత్తున పోలీసులను మోహరించి సర్వే పనులు చేపడుతున్నారు.కాగా,30 వేల ఎకరాల్లో ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మించనున్నది. హైదరాబాద్ నగర శివార్లలో నిర్మించాలని తలపెట్టిన ఫ్యూచర్ సిటీ కోసం అదనంగా 16 వేల ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిం ది. ఇప్పటికే ప్రభుత్వం దాదాపు 13,973 ఎకరాల భూమిని సిద్ధం చేసింది. దీనికి అదనంగా 16 వేల ఎకరాలకు పైగా భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని సర్కారు నిర్ణయించింది. అంటే మొత్తం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనుంది. ఫ్యూచర్ సిటీ కోసం అదనంగా16 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ విధానంలో సేకరించనున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967